ప్రజాశక్తి
శనివారం 12 ఆగస్టు 2023
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

పవన్ పర్యటన ఎటువైపు..!

- సొంత అజెండాగాక మోడీ దూతలా వ్యవహారం
- రుషికొండ, భూ దురాక్రమణలపై గత విమర్శలకే పరిమితం
- షెడ్యూల్ ఖరారులోనూ తర్జన భర్జన

రుషికొండకు వెళ్తూ అభివాదం చేస్తున్న పవన్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

జనసేన అధినేత పవన్ కల్యాణ్ విశాఖ పర్యటన అంటేనే అటు ప్రభుత్వం, ఇటు పోలీస్ యంత్రాంగంలో గుబులు రేగుతోంది. శాంతి భద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉన్నందున పవన్‌కు అనుమతులు కంటే అననుకూల పరిస్థితులే నగరంలో ఎదురవుతున్నాయి. మరోపక్క ఆయన తాజా పర్యటనపై విమర్శలూ లేకపోలేదు. సొంత అజెండాగాక ప్రధాని మోడీ దూతలా వ్యవహారం ఉందంటూ పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

నగరంలో అత్యధికంగా పవన్ అభిమానులు, ఆయనంటే ఇష్టపడేవారు ఉన్నారన్నది తెలిసిందే. ఏ సినిమా రిలీజైనా ఫ్యాన్స్ చేసే హంగామా అంతా ఇంతా కాదు. అలాంటిది పవనే నేరుగా వస్తున్నాడంటే కేరింతలు, చప్పట్లు, కేకలు అన్నీ ఇన్నీ కావు. ఇవన్నీ ఒక ఎత్తైతే వచ్చే వారంతా ఓట్లేయడం లేదన్న విషయాన్ని పవన్ కల్యాణ్ కూడా గుర్తించారు. గురువారం రాత్రి నగరంలోని జగదాంబ జంక్షన్‌లో జరిగిన వారాహి విజయ యాత్ర బహిరంగ సభలో 'నేను సిఎం అవ్వాలనుకుంటే అయిపోను.. ఇక్కడకి వచ్చిన మీరంతా అనుకోవాలి, వచ్చిన వారంతా ఓట్లేయాలి' - అంటూ చెప్పడం వెనుక పెద్ద ఆంతర్యమే దాగి ఉంది. గతంలో తాను గాజువాకలో నిల్చొన్నప్పుడు జరిగిన అనుభవం పునరావృతం కాకుండా పవన్ జాగ్రత్త పడ్డాడని అర్థమవుతోంది. ఇదిలా ఉండగా గురువారం నాటి సభలో సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకూ పవన్ ప్రసంగం సాగగా, మొదటి 5 నిమిషాల్లోనే వందల సంఖ్యలో సభా ప్రాంగణం నుంచి వెనుదిరగడం గమనార్హం.

ప్రధానికి తనెంతో ఇష్టమనే ప్రచారంలో మునిగిన పవన్

తాను ఒంటరిగా లేనన్న సంకేతాన్ని పవన్ కల్యాణ్ విశాఖ సభ ద్వారా ఇచ్చారు. తనను ప్రధాన మంత్రి మోడీ బాగా ఇష్టపడతాడంటూ పదేపదే చెప్పుకోవడం కనిపించింది. రాష్ట్రంలోనూ, విశాఖలో జరుగుతున్న ప్రభుత్వ అక్రమాలన్నిటిపైనా ఫిర్యాదులు చేస్తానంటూ బెదిరింపులకు దిగారు. అయితే, సభికుల నుంచి పెద్దగా స్పందన కానరాలేదు.

అనేక సందేహాలు

హోదాపై కేంద్రాన్ని ప్రశ్నిస్తానంటూ గతంలో చెప్పిన పవన్ తాజాగా ఎక్కడా ప్రశ్నించడం లేదు. మోడీకి అత్యంత ప్రీతిపాత్రుడునని చెబుతున్నా.. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపేందుకు ప్రయత్నించలేదు. సరికదా.. ఆ నెపాన్ని రాష్ట్ర ప్రభుత్వంపై ఎందుకు నెడుతున్నారన్నది రాజకీయ కోణం నుంచి చూసిన వారెవరికైనా అర్థమవుతుంది. కేవలం తన పోరుబాట అంతా రాష్ట్రంలోని మిగతా 2లో..

స్థాయీ సంఘంలో 48 అంశాలు ఆమోదం

సమావేశంలో పాల్గొన్న స్థాయీ సంఘం సభ్యులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి స్థాయీ సంఘ సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయీ సంఘ సమావేశ మందిరంలో జరిగింది. అజెండాలో 48 అంశాలు పొందుపరచగా అన్ని అంశాలూ అమోదం పొందాయి. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి సుమారు రూ.829.22 లక్షల పనులకు, ప్రజారోగ్య విభాగానికి సంబంధించి సుమారు రూ.73.15 లక్షల పనులకు ఆమోదం లభించింది. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి సుమారు రూ.65.55 లక్షల పనులకు ఆమోద ముద్ర పడింది. రెవెన్యూ విభాగానికి చెందిన లీజులను పొడిగించారు. ఈ సమావేశంలో స్థాయీ సంఘ సభ్యులతో పాటు ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, డిసి (రెవెన్యూ) ఫణిరామ్, కార్యదర్శి పి.నల్లనయ్య, జోనల్ కమిషనర్లు శివప్రసాద్, ఆర్‌జివి.కృష్ణ, సింహాచలం, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్, కార్యనిర్వాహక ఇంజినీర్లు పాల్గొన్నారు.

సికింద్రాబాద్-శ్రీకాకుళం రోడ్డు మధ్య ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : అదనపు రద్దీని క్లియర్ చేయడానికి, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి రైల్వే సికింద్రాబాద్-శ్రీకాకుళం రోడ్డు మధ్య ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. ఆ ప్రకారం.. 07069 సికింద్రాబాద్-శ్రీకాకుళం రోడ్ ప్రత్యేక రైలు ఆగస్టు 14 సాయంత్రం 19.30 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 09:00 గంటలకు దువ్వాడ చేరుకుని మరలా 09:05 గంటలకు బయలుదేరి 12.30కి శ్రీకాకుళం రోడ్డుకు చేరుకుంటుంది. 07070 శ్రీకాకుళం రోడ్ - సికింద్రాబాద్ ప్రత్యేక రైలు ఆగస్టు 15 మధ్యాహ్నం 15.00 గంటలకు శ్రీకాకుళం రోడ్‌లో బయలుదేరి సాయంత్రం 18:05 గంటలకు దువ్వాడ చేరుకుని మరలా 18:07 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.45 గంటలకు మిగతా 2లో..

గ్రంథాలయాల స్వాధీనానికి కేంద్రం కుట్ర

వార్త మెయిన్‌లో..

విధి నిర్వహణలో అలసత్వం వద్దు

వార్త 4లో..

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణతో తీవ్ర నష్టం

వార్త 2లో..

అడ్మిన్ బిల్డింగ్ ముట్టడికి ర్యాలీగా వెళ్తున్న స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులు

స్టీల్ అడ్మిన్ బిల్డింగ్ ముట్టడి

సమస్యల పరిష్కారానికి ఉక్కు యాజమాన్యం హామీ వార్త మెయిన్‌లో..

తీరని డంపింగ్ యార్డు సమస్య

- జోనల్ కార్యాలయంలోనే చెత్త
- ఆ తరువాత కాపులుప్పాడకు తరలింపు
- రవాణాకు భారీ ఖర్చు
- ప్రతిపాదన దశ దాటని స్థల కేటాయింపు
- ఆసక్తి చూపని మంత్రి అమర్‌నాథ్

జోనల్ కార్యాలయంలో ఉన్న చెత్త

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

జివిఎంసి అనకాపల్లి జోన్ డంపింగ్ యార్డుకు స్థలం కరువైంది. 2013 జులై 31న జివిఎంసిలో అనకాపల్లి పురపాలక సంఘం విలీనమైనప్పటి నుంచీ స్థల ప్రతిపాదన కార్యరూపందాల్చలేదు. జిల్లా కేంద్రమైన తరువాత డంపింగ్ యార్డు సమస్య తీరుతుందని అనకాపల్లి ప్రజలు భావించినా పరిష్కారంకాలేదు. చెత్త వేయడానికి డంపింగ్ యార్డు లేకపోవడంతో జోనల్ కార్యాలయ ఆవరణలో రోజుకు 82 నుంచి 90 టన్నుల చెత్త వేస్తున్నారు. ఇక్కడ నుంచి రెండు టిప్పర్లు, రెండు టూరాస్, రెండు మినీ టిప్పర్లు ద్వారా విశాఖ నగరంలోని కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. అనకాపల్లి నుంచి కాపులుప్పాడకు చెత్త తరలించడానికి రోజుకు రూ.25 వేలకుపైగా ఖర్చవుతున్నట్లు తెలిసింది. ప్రభుత్వాలు, అనకాపల్లి ఎమ్మెల్యే, ఎంపీలు, జివిఎంసి పాలకవర్గాలు మారుతున్నా డంపింగ్ యార్డు సమస్య మాత్రం అలాగేవుంది. పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ కేంద్రం అనకాపల్లిలో డంపింగ్‌యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశించినా నాలుగేళ్లు గడించింది తప్ప స్థల కేటాయింపు జరగలేదు. పట్టణం నడిబొడ్డునవున్న జోనల్ కార్యాలయ ఆవరణలోకి చెత్త తరలించడం వల్ల పరిసర ప్రాంత ప్రజలు మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

తీరని డంపింగ్ యార్డు సమస్య

అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు.

ఆది నుంచీ అవస్థలే.. !

అనకాపల్లి పురపాలక సంఘం కాలం నుంచీ డంపింగ్ యార్డు సమస్య వుంది. చాలా కాలం శారదానగర్ పంచాయతీ కార్యాలయం వెనుకనున్న స్థలంలోకి చెత్త తరలించారు. గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో కూండ్రం పంచాయతీ జగ్గయ్యపేట వద్ద స్థలంలో కొంత కాలం చెత్త వేశారు. ఇక్కడ కూడా చెత్త వేయడాన్ని ప్రజలు వ్యతిరేకించడంతో మరోదారిలేక కొప్పాక వద్ద ఖాళీ స్థలంలోకి చెత్త తరలించారు. అక్కడా స్థానికుల నుంచి అభ్యంతరాలు రావడంతో ప్రత్యామ్నాయంలేక జివిఎంసి అనకాపల్లి జోనల్ కార్యాలయ ఆవరణలోని స్థలంలోకి చెత్తను తరలిస్తున్నారు. డంపింగ్ యార్డుకు కనీసం పది నుంచి 15 ఎకరాల వరకు స్థలం అవసరం కానుంది. అయితే జివిఎంసికి భూమి బదలాయించకపోవడంతో డంపింగ్‌యార్డు సమస్య తీరలేదు. వర్మీ కంపోస్టు ఎరువు తయారుచేసి అమ్మడం ద్వారా కొంత ఆదాయం సమకూరడానికి జోనల్ కమిషనర్‌గా పనిచేసిన షేక్ సుభాని గట్టి ప్రయత్నం చేశారు. ఆయన బదిలీ తరువాత ఆ ప్రయత్నం కొనసాగింపు లేదు. స్థానిక ఎమ్మెల్యేలకు డంపింగ్ యార్డు తరలించాలన్న శ్రద్ధలేదు. ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలేదు. స్థానికంగా వీరు నివసించకపోవడంతో దోమల బెడద వీరికి తెలియడంలేదు.

త్వరలో స్థలం కేటాయింపు

డంపింగ్ యార్డుకు స్థలం కేటాయించాలని జివిఎంసి నుంచి కలెక్టర్‌కు ప్రతిపాదనలు వెళ్లాయి. స్థలం కేటాయించే వరకు జోనల్ కార్యాలయం ఆవరణలోకి చెత్త తరలించకతప్పదు. స్థల పరిశీలన జరుగుతోంది. త్వరలో స్థలం కేటాయిస్తారని ఆశిస్తున్నాం.

ఎస్.వెంకటరమణ, జోనల్ కమిషనర్, అనకాపల్లి జోన్

పవన్ పర్యటన ఎటువైపు..!

వైసిపిపైనే అన్నది దండలో దారంలా వెల్లడవుతోంది. మోడీ వద్ద తనకున్న పలుకుబడితో వైజాగ్ స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని ఆపగలిగితే పవన్‌కు విశాఖ ప్రజలు ఆదరిస్తారనడంలో ఎలాంటి సందేహమూ లేదు. కానీ ఆ పనిచేస్తానని మాత్రం పవన్ ఎక్కడా హామీ ఇవ్వకపోవడం కనిపిస్తోంది. ఈ నెల 10 నుంచి 19 వరకూ వారాహి యాత్రను ఈ ప్రాంతంలో చేపట్టాలని జనసేన నిర్ణయించుకున్నప్పటికీ ఎప్పుడెప్పుడు.. ఎక్కడెక్కడికి వెళ్లాలన్నది శుక్రవారం వరకూ స్పష్టత ఇవ్వలేకపోయింది. అప్పటికప్పుడు షెడ్యూల్‌ను తయారుచేసి మధ్యాహ్నం తర్వాత ఆ పార్టీ నేతలు విడుదల చేశారు.

సికింద్రాబాద్-శ్రీకాకుళం రోడ్డు మధ్య ప్రత్యేక రైళ్లు

సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లె, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం, చీకూరుపల్లి మీదుగా ప్రయాణిస్తాయి.

వైసిపి పాలనలో సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యం

కలెక్టరేట్ : వైసిపి పాలనలో రాష్ట్రంలోని సాగు నీటి ప్రాజెక్టులు నిర్వీర్యమైపోయాయని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.నజీర్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ఆగస్టు 1 నుంచి 10 వరకు రాష్ట్రంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను సందర్శించారని, ప్రాజెక్టులలో జరుగుతున్న అవినీతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నిపుణులు వివరించారని తెలిపారు. ప్రాజెక్టుల పేరిట నేడు దోపిడీ జరుగుతోందన్నారు.

DOCUMENTS LOST

I, **SAGILI CHANDRA SEKHARA REDDY** S/o Sagili Narayana Reddy, resident of D.No. 15-3-62, Flat No. D6, Beach Gardens Apartments, Beach Road, Opp. Century Club, Maharanipeta, Visakhapatnam, AP-530002. I have lost my property documents bearing plot No. 172, situated at Shamshabad Village and Gramapanchayat, covered by **725/8** of **325 Sq.Yds or 271.96 Mtrs** in southern Paradise PH-1 with registered sale deed No. **13420/2006,** while i was travelling from Jagadamba Center to my home on **29-06-2023.** If anyone found the same i request you to please return the documents to me. Cell: **9014289657**

IN THE HONOURABLE COURT OF SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM.
O.S. NO. 2020/2017

BETWEEN:
Smt. Y. Subbalakshmi ......Plaintiff.
AND :
Porna Pratap ......Defendant.
To
Porna Pratap S/o Rama Rao, aged about 47 years, Hindu, R/o D.No.39-3-23/A, Masjid Junction, Ruvi Residency, Murali Nagar, Visakhapatnam.

NOTICE

Please take notice that the Plaintiffs filed the above O.S. 220/2017 against you for recovery of the amount due from you, which stands posted to **1-9-2023** for your appearance and on which date you should appear before the above honourable Court in person or through an Advocate and if fails to appear on that day at **10-30 A.M.,** the matter will be heard and decided exparte.
As per the orders of the Honourable Court.

P. VENUGOPALA RAO
Advocate,
Vizianagaram

IN THE HONOURABLE COURT OF SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM.
O.S. NO. 221 /2017

BETWEEN:
Avala Umachanteswara Rao ....Plaintiff.
AND:
Porna Pratap ......Defendant.
To
Porna Pratap S/o Rama Rao, aged about 47 years, Hindu, R/o D.No.39-3-23/A, Masjid Junction, Ruvi Residency, Murali Nagar, Visakhapatnam.

NOTICE

Please take notice that the Plaintiffs filed the above O.S. 221/2017 against you for recovery of the amount due from you, which stands posted to **24-8-2023** for your appearance and on which date you should appear before the above honourable Court in person or through an Advocate and if fails to appear on that day at **10-30 A.M.,** the matter will be heard and decided exparte.
As per the orders of the Honourable Court.

P. VENUGOPALA RAO
Advocate,
Vizianagaram

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణతో తీవ్ర నష్టం

ప్రజాశక్తి - ఉక్కునగరం : వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అయితే రాష్ట్రానికి, ముఖ్యంగా ఉత్తరాంధ్రకు తీవ్ర నష్టం జరుగుతుందని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 911వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ ఎఫ్ఎండి, ఆర్ఎస్ అండ్ ఆర్ఎస్, ప్లాంట్ డిజైన్, సిఎంఇ, వివిఎస్‌జిహెచ్ విభాగం కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ నాయకులు వరసాల శ్రీనివాసరావు, గంధం వెంకటరావు, కారు రమణ మాట్లాడారు. విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగంలోనే ఉంటుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేసే వరకూ పోరాటాలు కొనసాగుతాయన్నారు. స్టీల్‌ప్లాంటే లేకుంటే విశాఖ అభివృద్ధి ఇంతలా జరిగుండేది కాదని, వేలాది మందికి ఉద్యోగాలు దక్కేవి కాదని అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటుపరమైతే హిందుస్థాన్ జింక్ వలే మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటు వారు రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ఉక్కు భూములను వాడుకొని పరిశ్రమను మూసివేస్తారని అన్నారు.

సుదీర్ఘకాలంగా కార్మికులు, ప్రజలు స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం ఉద్యమాలు చేస్తుంటే కేంద్రంలోని మోడీ సర్కారు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు శ్రీను, సిహెచ్.వెంకటరావు, వరసాల బాలకృష్ణ, డి.మధు, పిసి.దొర, వి.రాజేశ్వరరావు, డి.రమణ పాల్గొన్నారు.

జిఎస్‌టి ఆడిట్‌తో వ్యాపారం సులభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జిఎస్‌టి డిపార్ట్‌మెంటల్ ఆడిట్ పన్ను విధించదగిన వ్యక్తి రికార్డులు, రిటర్న్‌లు, ఇతర డాక్యుమెంటేషన్‌లను పరిశీలించే ప్రక్రియ అని జిఎస్‌టి ఇంటెలిజెన్స్ ప్రిన్సిపల్ అడిషనల్ డైరెక్టర్ ఎంఆర్‌ఆర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం నగరంలోని మారియట్ హోటల్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ జిఎస్‌టి చట్టంపై అవగాహన అవసరమన్నారు. ఆడిట్‌తో వ్యాపారం సులభతరమవుతుందన్నారు. సదస్సులో సిఐఐ విశాఖపట్నం ఛైర్మన్ డాక్టర్ పిపి.లాల్‌కృష్ణ, సిఐఐ విశాఖపట్నం ఫైనాన్స్ అండ్ టాక్సేషన్ ప్యానెల్ కన్వీనర్, ఎపి హైకోర్టు ప్రాక్టీసింగ్ అడ్వకేట్ అనిల్ కుమార్ బెజవాడ, పిబిఎల్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.రాజేష్, సిఐఐ వైస్ ఛైర్మన్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

బిటి రోడ్డు పనుల పరిశీలన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

జివిఎంసి 41వ వార్డులో జరుగుతున్న బిటి రోడ్డు పనులను 41వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ కోడిగుడ్ల పూర్ణిమ, వైసిపి సీనియర్ నాయకులు కోడిగుడ్ల శ్రీధర్ పర్యవేక్షించారు. పనుల నాణ్యత అడిగి తెలుసుకున్నారు. టెండర్‌లో ఇచ్చిన నిబంధనలు అనుసరించి పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పబ్లిక్ వర్క్స్ ఎఇ సతీష్, కాంట్రాక్టర్ తాల్ల అప్పలనాయుడు, వర్క్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్, 41వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ వి.వేలంగినిరావు పాల్గొన్నారు.

కోలా గురువులుతో పలువురు భేటీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : శుక్రవారం ఉదయం వైసిపి నగర కార్యాలయంలో డిసిసిబి ఛైర్మన్, వైసిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులును మర్యాదపూర్వకంగా పలువురు కలిసి అభినందించారు. వీరిలో కార్మిక నాయకుడు మంత్రి రాజశేఖర్, మాజీ కార్పొరేటర్లు కొప్పుల వెంకట్రావు, బోదులపాటి ఉమామహేశ్వరరావు, జర్నలిస్ట్ సంఘం నాయకులు పి.నారాయణ ఉన్నారు.

ట్రయంఫ్ వాహన విక్రయాలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : నగరంలో ట్రయంఫ్ వాహన విక్రయాలు ప్రారంభమయ్యాయి. ట్రయంఫ్ స్పీడ్ 400 వాహనాన్ని మద్దిలపాలెంలోని తమ నూతన షోరూమ్‌లో డెలివరీ చేసినట్టు ఆ షోరూం స్థానిక ప్రతినిధి శుక్రవారం వెల్లడించారు. జూన్ 27న లండన్‌లో విడుదలైన ట్రయంఫ్ స్క్రాంబ్లర్ 400 ఎక్స్‌కు వినియోగదారుల నుంచి అపూర్వ స్పందన లభించిందన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

కలెక్టరేట్ : వైద్య విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఆర్.రవీంద్రనాథ్ డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు.

మహారాజశ్రీ విజయనగరం ఫేమిలీ జడ్జి మరియు 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
M.V.O.P. 393/2021

Between :
Malluvalasa Mahesh ......Petitioner
And:
Nakkella Sanyasi Rao and Others ...Respondents
To,
R-1: Nakkella Srinivasa Rao, S/o Appa Rao, Driver, APSRTC, R/o D.No.7-16, Savithi Nagar, Chinamhshidiwada, Pendurthi Mandal, Visakhapatnam.

పై నెంబరు పిటిషనులో పిటిషనరు అనేకసార్లు మీకు నోటీసులు పంపినా మీరు తీసుకోనందున పై పిటిషను మీకు నోటీసు నిమిత్తం 1-9-2023దీకి వాయిదా పై కోర్టులో ఉన్నది. సదరు కేసులో మీకు ఎట్టి ఆక్షేపణలున్న ఎడల **తే 1-9-2023దీన ఉదయం 10-30 గం॥**లకు పై కోర్టులో హాజరై మనవి చేసుకొనవలెను. లేనిచో పై పిటిషను మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు
J.Bheemasena Rao
Advocate for Petitioner,
Vizianagaram,
Cell: 9441053628

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIUNAL CUM-FAMILY JUDGE AT VIZIANAGARAM.
M.O.P.No. 3/2023

Between:-
Smt. Kolli Parvathi and another. ...Petitioners.
And:-
Sri. Yedlapalli Siva Krishna and 7 others. .....Respondents.

NOTICE TO THE RESPONDENTS Nos.1,2,5 & 6

R.1:-Yedlapalli Siva Krishna, S/o.Venkateswara Rao, Hindu, aged about 35 years, Driver of Car bearing No. AP 31 BW 7227 residing at D.No.31-13-22/6, Sathavahana Nagar, Kurmanapalem, Visakhapatnam.
R.2:-P.V.V.S.N.Murthy, S/o. Subbarao, Hindu, Owner of Car bearing No. AP 31 BW 7227, residing at 1-113-652, LIG-53, Sector-8, MVP colony, Visakhapatnam.
R.5:-Surendra Sahu, S/o. Abhimanyu, Hindu, aged about 46 years, Driver of Lorry bearing No: AP 31 V 2556, residing at Kindiboyiguda Village, Sunkarametta Panchayat, Aruku Mandal, Visakhapatnam District.
R.6:- Ch. Mala Kondaiah, S/o. Kondaiah, Owner of Lorry bearing No: AP 31 V 2556, residing at Sanghivalasa, Tagarapuvalsa, Visakhapatnam.

Please take notice that the above matter stands posted to 12.09.2023 for the appearance of the respondents 1,2,5 & 6 before the Honourable Court of the Motor Accident Claims Tribunal cum Family Judge at Vizianagaram by 10.30 a.m. If you fail to appear before the said Honourable court by **10.30 a.m., on 12.09.2023** in person or through an advocate, the above matter will be decided in your absence and ex parte.

CH.Damodar Rama Mohana Rao(Damu)
G. Appa Rao, Advocates,
Advocate for the petitioner.
Sai Bhavan, D.no:8-18/1-55, Pradeepnagar,
Vizianagaram, Cell No: 9393328926, 9052648232

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.413/2022

Between :
State Bank of India, RACPC-1, SAR Wing, Siripuram, Visakhapatnam,
Rep. by its Manager ...Plaintiff
And:
Sri Batha Jagadish & another ...Defendants

SUMMONS

To,
D-1: Sri Batha Jagadish,
S/o. Late Shankar Rao, Hindu, aged 25 years, R/at D.No.52-14-50/2, Resapuvanipalem, Near Durgalmma Temple, Visakhapatnam
and also at D.No.1-13-4, SBI Colony, Pedawaltair, Visakhapatnam-16.
D-1: Batha Sridevi,
W/o. Late Shankar Rao, Hindu, aged 45 years, R/at D.No.52-14-50/2, Resapuvanipalem, Near Durgalmma Temple, Visakhapatnam-16.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **11-10-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **11-10-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
K. VEDAVATHI, Advocate
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE, AT: VISAKHAPATNAM
O.S. 755/2022

Between:
CANARA BANK, Dabagardens Branch,
Visakhapatnam, Rep. by its Power of Attorney Holder ...Plaintiff
And:
M/s. Google Stores and 2 others ...Defendants

SUMMONS

To
D-1: M/s. Google Stores,
being Rep. by its Proprietor Meduri Vijaya Kumar, D.No.10-4-119, Shop No.2, Gajuwaka, Visakhapatnam-26.
D-2: Sri Meduri Vijaya Kumar,
S/o. Late M. Subramanyam, R/at D.No.124-107-19/4, Kanithi Road, beside Deepthi Book Stores, Chinnagantyada, Gajuwaka, Visakhapatnam-26.

Please take notice that the above named Plaintiff has instituted the above suit against you for recovery of suit amount with subsequent interest and costs and other reliefs and the matter stands posted to **06-09-2023** for your appearance. Therefore, you are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **06-09-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
Y.N. RAO, Advocate,
Visakhapatnam -43.

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు 1వ అదనపు జుడిషియల్ మేజిస్ట్రేట్ వారి కోర్టులో
S.T.C.No. 79/2022

బిట్వీన్:
గోపిరెడ్డి విజయలక్ష్మి ...ఫిర్యాది
మరియు
షేక్ భాషా మరియు ఒకరు ...ముద్దాయిలు

1వ ముద్దాయి: షేక్ భాషా, తండ్రి: గౌస్ మొహిద్దీన్, వయస్సు 44 సం॥లు, ప్లాట్ నెం. 102, ఎస్.బి.ఐ. అపార్టుమెంటు, శ్రీనగర్, గాజువాక, విశాఖపట్నం.
2వ ముద్దాయి: షేక్ ఆయేషా బేగం, భర్త: భాషా, వయస్సు 39 సం॥లు, ప్లాట్ నెం. 102, ఎస్.బి.ఐ. అపార్టుమెంటు, శ్రీనగర్, గాజువాక, విశాఖపట్నం.

పై నెంబరుగల కేసులో పై కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు సమనులు పంపినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా సమనులు తీసుకోనందున శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు కేసు **ది.30-08-2023వ** తేదీ వాయిదా అయి ఉన్నది. కావున మీరు కానీ, మీయొక్క న్యాయవాది గారి ద్వారా గాని సదరు వాయిదా రోజు **ఉదయం గం॥10:30 ని॥ల** లగాయితూ హాజరు కావలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానం చేయబడును అని మీకు ఈ పత్రికా ముఖంగా తెలియజేయడమైనది.

వి.ఎస్.రాధాకృష్ణ
అడ్వకేట్, తాడేపల్లిగూడెం
సెల్: 93469 10904

నారు మొక్కల పెంపకంపై శిక్షణ

రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి- ఆనందపురం : వేములవలస రైతు భరోసా కేంద్రంలో కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం ఆ ధ్వర్యంలో 'ప్రో ట్రేలలో నారు మొక్కల పెంపకం'పై రైతులకు శుక్రవారం శిక్షణనిచ్చారు. ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.సత్తిబాబు మాట్లాడుతూ కూరగాయల నారు మామూలు పద్ధతిలో కాకుండా ప్రో ట్రేలలో పెంచితే వేరు కుళ్ళు తెగులు నివారించవచ్చని , అధిక దిగుబడులు పొందవచ్చని రైతులకు సూచించారు.. కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ కూరగాయల పంటలలో విచక్షణ రహితంగా పురుగు మందులు వాడకుండా, వేపనూనె పిచికారీ చేయడం ద్వారా ఆరోగ్యకరమైన పంటను తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. కొండపూడి కృషి విజ్ఞాన కేంద్రంలో బొప్పాయి, కాయగూరల నారు అందుబాటులో ఉందని రైతులు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్ కిషోర్‌కుమార్ , డాక్టర్ కె శంకరరావు, ఎపిఎంఐపి పీడీ ఎం.ఎ.రహీం, భీమునిపట్నం ఎడిఎ డాక్టర్ బొడ్డేపల్లి బి విజయప్రసాద్, ఎఒ సిహెచ్ సంధ్య రత్నప్రభ, ఉద్యాన శాఖ అధికారిని సోనీ, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్.కె అహ్మద్ గౌస్, వేములవలస ఎంపిటిసి కోరాడ సూర్య కుమారి సచివాలయ కన్వీనర్లు కోరాడ అచ్యుత సాధు రాంబాబు, కోన శీను, బంటుపల్లి వారి కల్లాలు, పెద్దిపాలెం గ్రామ రైతులు పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు పునరుద్ధరణ

ఆపరేషన్ థియేటర్ ప్రారంభిస్తున్న ఎంపిపి

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని రేవిడి పిహెచ్‌సిలో నాలుగేళ్లుగా నిలిచిపోయిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఈ మేరకు శుక్రవారం పునరుద్ధరించిన ఆపరేషన్ థియేటర్‌ను ఎంపిపి కె రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ నాలుగేళ్లుగా రేవిడిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిలిపేయడం వల్ల స్థానికులు ప్రయివేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వచ్చేదని, రూ.10వేలు నుంచి రూ.20వేలు వరకు ఖర్చు పెట్టాల్సి వచ్చేదన్నారు. దీనిపై మండల సమావేశంలో ప్రస్తావించడంతో సంబంధిత అధికారులు స్పందించి, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసేందుకు అనుమతి ఇచ్చారన్నారు. పునరుద్ధరణ తర్వాత తొలిరోజున పిహెచ్‌సి డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో ముగ్గురు వైద్యులు ఆరుగురు మహిళలకు కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేశారు.

తరగతుల విలీనంతో

'నాడు - నేడు' అభివృద్ధి నిరుపయోగం

- ఆధునికీకరించాక వినియోగం లేక దిష్టిబొమ్మల్లా పాఠశాల భవనాలు
- ముందుచూపు లేని రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై సర్వత్రా విమర్శలు

నాడు నేడు నిధులతో అభివృద్ధి చేసిన అమనాం, తాటితూరు ప్రాథమిక పాఠశాలలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాడు నేడు పథకం, అదే ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల నీరుగారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని చిప్పాడ, తాటితూరు, అమనాం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలతోపాటు మంగమారిపేట, మజ్జి పేట, అన్నవరం పంచాయితీ పైలపేట పాఠశాలలు విలీన జాబితాలో ఉన్నాయి.ఆయా పాఠశాలల్లోని 3,4,5 తరగతుల విద్యార్థులను కిలోమీటరు దూరంలో ఉన్న ఉన్నత, యుపి పాఠశాలలకు పంపించారు. ప్రస్తుతం ఆయా పాఠశాలల్లో కేవలం 1,2 తరగతుల విద్యార్థులే ఉన్నారు. దీంతో చిప్పాడ ప్రాథమిక పాఠశాలలో 10 మంది, తాటితూరులో 40 మంది, అమనాంలో 32 మంది, మంగమారిపేటలో 19 మంది, మజ్జిపేటలో 21 మంది, పైలపేటలో 12 మంది 1,2 తరగతుల విద్యార్థులు మిగిలారు.తరగతుల విలీనంతో ఆయా పాఠశాలల్లోనాడు నేడు పథకం కింద లక్షలు వెచ్చించి చేపట్టిన అభివద్ధి పనులు నిష్ప్రయోజనంగా మారాయి.

చిప్పాడ ప్రాథమిక పాఠశాలలో రెండో విడత నాడునేడులో రూ.14లక్షలతో 2022-23లోప్రహరీ, బాలురు బాలికల కోసం వేర్వేరు మరుగుదొడ్లు, పాడైనభవనం పైకప్పు మరమ్మతులు చేపట్టారు. ఫర్నీచర్, స్మార్ట్ టివి రానున్నాయి. గ్రీన్ చాక్‌బోర్డ్ ఏర్పాటు చేశారు.

అమనాంలో నాడునేడు మొదటి విడతలోనే 2021-22 లో రూ.15 లక్షలతో 5 తరగతి గదుల్లో మూడింటిని గ్రానైట్ తో తీర్చిదిద్దారు పాఠశాల ముఖ ద్వారం ఆర్చి, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. తాటితూరులో 2020-21లోనే తొలి విడత నాడు,నేడు నిధులు రూ.25 లక్షలతో బాలబాలికలకు వేర్వేరుగా చెరో రెండేసి మరుగుదొడ్లు, మూడు గదులకు గ్రానైట్ టైల్స్, ఇతర ఆధునికీకరణ పనులు చేపట్టారు. అభివృద్ధి చేసిన తర్వాత ఆయా పాఠశాలల్లోని 3,4,5 తరగతులను ఎత్తేయడంతో నేడు నిరుపయోగంగా మారిపోయాయి.

భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి -భీమునిపట్నం : భూగర్భ జలాలను కాపాడుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత కావాలని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. శుక్రవారం 'వర్షపు నీటిని ఒడిసి పట్టు' అంశంపై నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి జి.మహేశ్వరరావు అధ్యక్షతన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సదస్సులోకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.మంజుల మాట్లాడుతూ, భూగర్భ జలాలను కాపాడుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె ఆంజనేయులు, సిఆర్‌పిఎఫ్ 198 బెటాలియన్ కమాండెంట్ రాజేష్ పాండే, డిప్యూటీ కమాండెంట్ భగత్‌సింగ్, సీనియర్ జర్నలిస్ట్ ఎన్ నాగేశ్వరరావు, ధరణి సొసైటీ వ్యవస్థాపకులు బి హరి వెంకటరమణ, సమాజ హిత వ్యవస్థాపకులు కెవిఎస్ నరసింహులు, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత ఆర్ లీలాప్రసాదరెడ్డి, అధ్యాపకులు వై వెంకటరావు మాట్లాడారు.

మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మంజుల

సమావేశంలో నీటి పొదుపు, వినియోగం, వర్షపునీటిని ఒడిసిపట్టుకుని నిల్వ ఉంచుకోవడం అంశాలను వక్తలు విద్యార్థులకు వివరించారు.అనంతరం నా భూమి, నా దేశం ప్రతిజ్ఞ చేశారు. సిఆర్‌పిఎఫ్ దళం తీసుకొచ్చిన మొక్కలను విద్యార్థులకు బహూకరించగా, వాటిని కాలేజీ ఆవరణలో నాటారు. మొక్కల సరంక్షణ బాధ్యతను విద్యార్థులకు అప్పగించారు

ఓపెన్ జిమ్ పరిశీలన

ప్రజాశక్తి- భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ స్థానిక బీచ్ దరి ఓపెన్ జిమ్‌ను జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము శుక్రవారం పరిశీలించారు. జిమ్ వద్ద గతంలో ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాలు పాడైనందున వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తామన్నారు. వైసిపి మూడో వార్డు ఇన్‌ఛార్జి మెలపల్లి షణ్ముఖరావు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు

పాడిరైతులకు బీమా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి -పద్మనాభం: మండలంలోని మద్ది పాల సొసైటీలో సహజ మరణం పొందిన సభ్య రైతులకు జనశ్రీ పథకం కింద మంజూరైన రూ.లక్ష చొప్పున బీమా చెక్కులను ఎంపిపి కె.రాంబాబు అందజేశారు. శుక్రవారం మద్ది పాలసంఘం అధ్యక్షులు కనకల ప్రకాష్ ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన పాడిరైతులు బి బంగారు నాయుడు. కె బంగారునాయుడు. కె సన్యాసినాయుడు కుటుంబాలల్లోని నామినీలకు వీటిని అందజేశారు.

అలాగే ధర్మవరపు సూరప్పడు అనే సభ్యరైతు మరణించినప్పటికీ, అతని వయస్సు అరవై ఏళ్లు నిండడంతో జనశ్రీ పథకం వర్తించని పరిస్థితుల్లో పాలసంఘం నుంచి రూ.30వేలు ఆర్థికసాయం అందజేశారు. పాడి పశువులు మరణించిన రైతులు కె రమణ. కె సిమ్మప్ప. పి జానకి రామయ్య, జె నారాయణలకు రూ.1.51లక్షల చెక్కులను అందజేశారు. పాడిరైతులు విధిగా బీమా చేయించుకోవాలని ఎంపిపి సూచించారు.

విద్యుత్ లైన్ల అభివృద్ధి

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి ఒకటోవార్డు కొత్తపేట, పిట్టవారి వీధిలో తుప్పు పట్టిన ఇనుప విద్యుత్ స్తంభం స్థానంలో సిమెంట్ స్తంభం శుక్రవారం మార్పుచేశారు. అలాగే సింగిల్ ఫేస్ విద్యుత్‌లైనును త్రీ ఫేస్ లైన్‌గా మార్చారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు విద్యుత్ సేవలను మెరుగుపరిచిన చిట్టివలస విద్యుత్ సబ్‌స్టేషన్ ఎఇ బి రవి, లైన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, సిబ్బందికి టిడిపి విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి పిట్ట సురేష్ కృతజ్ఞతలు తెలిపారు

నామినేషన్ల పరిశీలన

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని లక్ష్మీపురం గ్రామ పంచాయితీ సర్పంచ్ స్థానానికి, టి నగరపాలెంలో 10వ వార్డు సభ్యత్వ స్థానానికి దాఖలైన నామినేషన్లు సక్రమంగానే ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె రాజేష్ పట్నాయక్ తెలిపారు. సర్పంచ్ స్థానానికి ఆరు, వార్డు స్థానానికి ఒక నామినేషన్ దాఖలైన విషయం విదితమే. శుక్ర వారం నామినేషన్ల పరిశీలన చేపట్టారు. ఎంపిడిఒ పి వెంకట రమణ ఉన్నారు.

బోనిలో మాజీ సైనికులకు సత్కారం

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని వేములవలస, బోని, వెల్లంకి, తరువాడ, గిడిజాల, పందలపాక, మామిడిలోవ, రామవరం, శొంఠ్యాం, పాలవలస, పేకేరు, సిర్లపాలెం, గండిగుండం, కణమాం పంచాయతీలలో నేలతల్లికి నమస్కారం చేసి, దేశ రక్షణలో పలు సేవలు అందించిన సైనికులను ఘనంగా సన్మానించారు. బోని గ్రామంలో మాజీ సైనికులు బోని సన్యాసినాయుడు, బుగత శ్రీనులను సత్కరించారు. అనంతరం వసుదకు వందనంలో మొక్కలు నాటారు సర్పంచ్ బోని అప్పలకొండ, ఎంపిటిసి, పంచాయతీ కార్యదర్శి ఆర్ నారాయణరావు పాల్గొన్నారు

తర్లువాడలో సర్పంచ్ బిఆర్‌బి నాయుడు ఆధ్వర్యంలో ఎంపిపి మజ్జి శారద ప్రియాంక, వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, గ్రామ కార్యదర్శి కరుణాకరరావు, గిడిజాలలో సర్పంచ్ శినగం అప్పలరాజు, వైస్ ఎంపిపి పాండ్రంకి శ్రీను, కోరాడ ముసలినాయుడు, గండిగుండంలో సర్పంచ్ గన్‌రెడ్డి శ్రీను, కనుమాంలో సర్పంచ్ ఆబోతు అప్పలరాము, వైసిపి నేతలు పినిశెట్టి సింహాచలం నాయుడు, గీతల దేవుడు, పాల్గొన్నారు

ఉద్యోగ కల్పన హామీ అమలులో నిర్లక్ష్యం

నిరుద్యోగ పోరాట సమితి రౌండ్ టేబుల్ సమావేశం ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై విమర్శలు

ప్రజాశక్తి- సీతమ్మధార : యువతకు ఉద్యోగ కల్పన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో తొక్కాయని పలువురు వక్తలు ఆరోపించారు. శుక్రవారం పౌర గ్రంథాలయంలో ఎపి నిరుద్యోగ పోరాట సమితి ఆధ్వర్యంలో సమితి రాష్ట్ర అధ్యక్షుడు మద్రివేముల శ్రీనివాస్ అధ్యక్షతన రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ విసి ఆచార్య బాల మోహన్‌దాస్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గంప గోవింద్, ఎపిటి మాజీ అధ్యక్షులు కొయ్య ప్రసాద్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ రామారావు, ఆప్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు, టిడిపి యువజన రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్, ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు, ఆచార్య సూరప్పడు, బిఆర్ఎస్ నాయకులు జెటి రామారావులతో పాటు టిఎన్ఎస్ఎఫ్, బిసి, ఎస్‌సి,ఎస్‌టి, ఎన్ఎస్‌యుఐ, వికలాంగుల సంఘం, యువజన, నిరుద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో సహజవనరులతో పాటు మానవ వనరులు ఎంతో కీలకమైన పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానవ వనరుల అభివృద్ధిపై తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నాయన్నారు. 142 కోట్ల జనాభా కల్గిన దేశంలో 40 కోట్ల మంది యువకులు ఉన్నారని, వారికి ఏటా మేకిన్ ఇండియా, స్కిల్ ఇండియా కింద ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, రెండువేలమందికి నైపుణ్యశిక్షణ ఇస్తామని ప్రధాని మోడీ హామీ ఇచ్చినా వాటిని అమలు చేయలేదన్నారు.ఇక రాష్ట్రంలో ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలను కల్పిస్తామన్న హామీ అమలులోనూ ముఖ్యమంత్రి జగన్ మడమ తిప్పారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి, హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి దినపత్రిక

ఉద్యోగ అవకాశాలు

విశాఖపట్నం కేంద్రంలో మార్కెటింగ్ విభాగాల్లో పని చేయుటకు ఉద్యోగాలు ఉన్నాయి.
ఆసక్తిగలవారు మా కార్యాలయానికి వచ్చి సంప్రదించగలరు.

1. గాజువాక డివిజన్ కో-ఆర్డినేటర్ (మార్కెటింగ్)
2. జాబ్‌వర్క్ ఎగ్జిక్యూటివ్ (ప్రింటింగ్ వర్క్)
3. హెల్పర్స్ (ప్రింటింగ్ సెక్షన్)

- మొదటి ఉద్యోగానికి ఇతర పత్రికలలో మార్కెటింగ్‌లో అనుభవం ఉండాలి. టీంని లీడ్ చేసే సామర్థ్యం ఉండాలి
- 2వ ఉద్యోగానికి ప్రింటింగ్ వర్క్ ఆర్డర్లు బుక్ చేసే అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
- 3వ ఉద్యోగానికి 10వ తరగతి/ఐ.టి.ఐ లేదా ప్రింటింగ్ సెక్షన్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు : 9490099125, 9490099133

ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయం : ప్లాట్ నెం.3, 'జి' బ్లాక్, ఇండస్ట్రియల్ పార్క్, వడ్లపూడి, ఆటోనగర్, విశాఖపట్నం-46

విధి నిర్వహణలో అలసత్వం వద్దు

విద్యార్థుల వర్క్ బుక్స్ పరిశీలిస్తున్న డిఇఒ చంద్రకళ

ప్రజాశక్తి - ఆరిలోవ : విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్.చంద్రకళ హెచ్చరించారు. శుక్రవారం నగరంలోని చంగల్‌రావు పేట, రెల్లివీధి జివియంసి ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. చెంగల్‌రావుపేట పాఠశాలలో ఉపాధ్యాయులు కాలానుగుణంగా సిలబస్‌ను పూర్తి చేయడం, విద్యార్థుల వర్క్ బుక్స్‌ను సరిదిద్దడంలో జాగ్రత్తలు తీసుకోవడంపై వారిని ప్రశంసించారు.వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, వారి స్థాయిని పెంచాలని ఆదేశించారు. అనంతరం రెల్లి వీధి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల వర్క్‌బుక్స్‌ను సకాలంలో దిద్దకపోవడం, విద్యాప్రమాణాల స్థాయి తక్కువగా ఉండడాన్ని గమనించి, హెచ్‌ఎం పర్యవేక్షణ లేదని మండిపడ్డారు. పాఠశాల భవనం మరమ్మతులు దృష్ట్యా విద్యార్థుల భద్రతకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. జిల్లా విద్యా శిక్షణ సంస్థ వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి, ఎంఇఒ పైడపు నాయుడు పాల్గొన్నారు.

దివీస్ ఆధ్వర్యాన మొక్కల నాటివేత

మొక్కలకు నీరు పోస్తున్న దివీస్ ప్రతినిధులు

ప్రజాశక్తి -తగరపువలస : హైవే అధికారుల పిలుపు మేరకు ఆనందపురం నుంచి మహారాజు పేట జంక్షన్ వరకు చిప్పాడ, దివీస్ సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగులు మూడు వేల మొక్కలు నాటారు. శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన సంస్థ డైరెక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ, మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

జనరల్ మేనేజర్ వైఎస్ కోటేశ్వరరావు మాట్లాడుతూ, తమ సంస్థ ఉద్యోగులు భీమిలి నియోజకవర్గంలో ఏటా వేలాది మొక్కలను నాటి, వాటి సంరక్షణ బాధ్యతలను చూస్తున్నారన్నారు. నేషనల్ హైవే అధికారి రామస్వామి , ఫణీంద్ర మాట్లాడుతూ, కోరిన వెంటనే మొక్కలను అందించిన దివీస్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఇసిడి, డిజిఎం ఎస్.బాలాజీ, మేనేజర్ ప్రసాద్, సిఎస్ఆర్ మేనేజర్ డి సురేష్‌కుమార్, ప్రతినిధులు పి శేఖర్‌బాబు, పి పైడినాయుడు పాల్గొన్నారు

మోగనున్న భెల్ ఎన్నికల నగారా

ప్రజాశక్తి -గాజువాక : భెల్ ఎన్నికల నగారా మోగనుంది. ఈమేరకు ఈనెల 17న విశాఖ భెల్ యూనిట్‌కు సంబంధించి ట్రైనింగ్ సెంటర్ వద్ద గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించనున్నారు.11 కార్మిక సంఘాల నుంచి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రతినిధులుగా ఈ సమావేశానికి హాజరై, ఎన్నికల తేదీలను ఖరారు చేస్తారు. భెల్ గుర్తింపు సంఘానికి జరగనున్న ఎన్నికలకు 450మంది కార్మికులు ఓటర్లుగా ఉన్నారు.

నేడు పవన్ కల్యాణ్ పర్యటన

ప్రజాశక్తి-పెందుర్తి : జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈనెల 12న వేపగుంట, సుజాతనగర్ ప్రాంతాల్లో పర్యటిస్తారని జనసేన నాయకులు ప్రకటనలో తెలిపారు. పంచగ్రామాల సమస్య, సుజాతనగర్‌లో వరలక్ష్మి అనే మహిళను వాలంటీరు హత్యచేసిన ఉదంతం, ఇతర సమస్యలను పవన్ ప్రస్తావిస్తారన్నారు. అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈమేరకు వేపగుంట నుండి పెందుర్తి వరకు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

అదానీ యాజమాన్యం వైఖరికి నిరసనగా

17న గంగవరం పోర్టు స్తంభన

అఖిలపక్ష పార్టీలు, కార్మిక సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశంలో నిర్ణయం

సమావేశంలో మాట్లాడుతున్న స్టీల్ సిఐటియు నేత అయోధ్యరాం

ప్రజాశక్తి- గాజువాక : గంగవరం పోర్టు నిర్మాణానికి సముద్రంతోపాటు సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసితుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ నెల 17న పరిసర గ్రామాల ప్రజలందరినీ సమీకరించి పోర్టును స్థంభింపజేయాలని గంగవరం పోర్ట్ ఎంప్లాయిస్ యూనియన్, అఖిలపక్ష పార్టీలు, కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించారు. శుక్రవారం గాజువాక ఎస్‌పిటి హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో వైసిపి గాజువాక ఇన్‌ఛార్జి తిప్పల దేవన్‌రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, కాంగ్రెస్ నేత ముత్యాలనాయుడు, స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు అయోధ్యరామ్, ప్రధాన కార్యదర్శి కోవిరి అప్పలరాజు, స్టీల్ ఏఐటియుసి అడిషనల్ జనరల్ సెక్రెటరీ జె రామకృష్ణ, స్టీల్ ఐఎన్‌టియుసి వర్కింగ్ ప్రెసిడెంట్, సిపిఎం నాయకులు బైరెడ్డి గురప్ప, సిపిఐ నాయకులు పల్లెటి పోలయ్య, ఐఎన్‌టియుసి కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొవిరి అవతారం, స్టీల్‌ప్లాంట్ నిర్వాసిత యూనియన్ నాయకులు ఉమ్మడి అప్పారావు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.

వైసిపి గాజువాక ఇన్‌ఛార్జి తిప్పల దేవన్‌రెడ్డి మాట్లాడుతూ నిర్వాసిత కార్మికుల సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శాయశక్తులా కృషి చేస్తున్నా గంగవరం పోర్టు యాజమాన్యం మొండివైఖరి వీడడం లేదని, దీంతో ఐక్యంగా ఉద్యమాన్ని ఉధృతం చేయడం ద్వారా అదానీ యాజమాన్యం మెడలు వంచుదామన్నారు. ఇదే స్ఫూర్తితో ఐక్యంగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. నిర్వాసిత కార్మికుల పోరాటానికి తమ వంతు ఆర్థికసాయం అందిస్తామని ప్రకటించారు. స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్టు వర్కర్లకు ఇస్తున్న వేతనాలను కూడా గంగవరం పోర్టులో పర్మినెంట్ ఉద్యోగులకు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. 39 రోజులుగా అన్ని పక్షాలను కలుపుకొని పోర్టు కార్మికుల పోరాటాన్ని అభినందించారు. ఇటువంటి యాజమాన్యానికి తగిన బుద్ధి చెప్పాలంటే పోర్టును స్తంభింపజేయడం ఒక్కటే మార్గమన్నారు. ఇప్పటికైనా అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం స్పందించి, 17లోగా సంప్రదింపులు ద్వారా కార్మికుల సమస్యలను పరిష్కరిం చాలని, లేకుంటే జరిగే పరిణామా లకు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి నల్లి తాతారావు అధ్యక్షత వహించిన సమావేశంలో మాద అప్పారావు, గంటిపిల్లి అమ్మోరు, గంటిపల్లి లక్ష్మయ్య, నొల్లి స్వామి, కదిరి సత్యానందం పాల్గొన్నారు.

అదానీ యాజమాన్యంపై రాష్ట్ర ప్రభుత్వం మెతక వైఖరి : పల్లా

గాజువాక : నిర్వాసిత కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్న అదానీ గంగవరం పోర్టు యాజమాన్యంపై రాష్ట్ర ప్రభుత్వం మెతక వైఖరి ప్రదర్శించడం దుర్మార్గమని టిడిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. శుక్రవారం గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికులు నిరవధిక నిరసనలు 39వ రోజుకు చేరిన సందర్భంగా దీక్షా శిబిరాన్ని పార్టీ నేతలు ప్రసాదుల శ్రీనివాసరావు, 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాస్, ఇతర నేతల బృందంతో సందర్శించారు.కార్మికులతో మాట్లాడి, వారి దీక్షలకు సంఘీభావం ప్రకటించారు. కార్మికుల ఉద్యమానికి తమ వంతు తోడ్పాటుగా రూ.లక్ష విరాళం అందించారు.

ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ 39 రోజులుగా నిరవధిక నిరసనలు చేస్తున్న కార్మికులతో యాజమాన్యం సంప్రదింపుల్లో సానుకూలత లేకపోవడం శోచనీయమన్నారు. గంగవరం పోర్టు యాజమాన్యం తమ మాట కూడా వినడం లేదని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, నేతలు చెప్పడం సిగ్గుచేటన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు వారి పోరాటానికి టిడిపి అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

కాలేజీ భవన నిర్మాణంలో అలసత్వం

కాలేజీ స్థలంలో సెల్ఫీ ఛాలెంజ్ చేస్తున్న రాజుబాబు

ప్రజాశక్తి -ఆనందపురం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ సొంత భవనం నిర్మాణంలో వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కోరాడ రాజుబాబు ఆరోపించారు. శుక్రవారం టిడిపి హాయంలో కాలేజీకి కేటాయించిన స్థలాన్ని సందర్శించి, భవన నిర్మాణంలో నిర్లక్ష్యంపై వైసిపి నేతలు, ప్రభుత్వానికి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు.

ఆనందపురం జూనియర్ కాలేజీకి ఎల్‌వి పాలెం పంచాయతీ సర్వేనెంబర్ 276లో ఐదెకరాల స్థలాన్ని 2019లోనే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కేటాయించి, భవన నిర్మాణాలకు రూ.3.50కోట్లను మంజూరు చేశామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పనులు చేపట్టడానికి వీలు లేకుండా పోయిందన్నారు. గడచిన నాలుగున్నరేళ్లలో కాలేజీ భవనం నిర్మాణంపై వైసిపి నేతలు, ప్రభుత్వం తీవ్రనిర్లక్ష్యం చూపిందని ఆరోపించారు. దీంతో హైస్కూల్‌లో షిఫ్టుల వారీగా తరగతులు నిర్వహణతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్య, విద్యార్థుల ఇబ్బందులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పనులు చేపట్టి పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మీసాల సత్యనారాయణ, ఆనందపురం ఎంపిటిసి బంటుపల్లి అప్పలస్వామి, నియోజకవర్గం వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కొట్టియాడ రెడ్డి బాబు, జనరల్ సెక్రెటరీ గుండు గోవిందరావు (చిన్నబాబు) రాష్ట్ర శెట్టి బలిజ అధ్యక్షులు అంగటి రాము, ఆనందపురం గ్రామ పార్టీ అధ్యక్షులు మజ్జి రాజు, ఎల్‌వి.పాలెం వైస్ ప్రెసిడెంట్ శ్రీను, కెఆర్‌బి యూత్ ప్రెసిడెంట్ గొర్ల సంతోష్‌కుమార్ కొట్టియాడ సత్యమూర్తి, కొటియాడ లక్ష్మణమూర్తి పాల్గొన్నారు

రూ.1.92 కోట్లతో కల్యాణ మండప పునర్నిర్మాణం

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 11వ వార్డు ఆరిలోవ దుర్గాలమ్మ గుడి వద్దనున్న పాత కల్యాణమండపం స్థానే కొత్తది నిర్మాణానికి శుక్రవారం నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఆరిలోవ ప్రాంత ప్రజల అవసరాలకు తగ్గట్టుగా, సుమారు వెయ్యి మందికి సరిపడేలా రెండు అంతస్తుల కల్యాణ మండపం నిర్మాణానికి రూ1.92 కోట్లను వెచ్చించనున్నట్లు తెలిపారు. నగర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న కృషిలో భాగంగా ఈ కల్యాణమండపాన్ని పునర్నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాసరావు, జెడ్‌సి కనక మహాలక్ష్మీ, నగర కార్పొరేషన్ డైరెక్టర్ మోహన్‌రావు, బిసి సెల్ అధ్యక్షులు బోని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న నగర మేయర్ హరి వెంకటకుమారి

పంటకోత ప్రయోగాలపై శిక్షణ

ప్రజాశక్తి -ఆనందపురం: వైఎస్ఆర్ పంటల బీమా, పిఎం ఫసల్ బీమా యోజన పథకాల కింద పంటకోత ప్రయోగాలపై భీమిలి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని వివిఎ, విహెచ్‌ఎ, ఎంపిఇఒలకు శుక్రవారం శిక్షణనిచ్చారు. పద్మనాభం ఎఎస్ఒ ఆచార్య వివిధ పైర్లలో పంట కోత ప్రయోగాల నిర్వహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భీమిలి సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ బొడ్డేపల్లి విజయ్‌ప్రసాద్, భీమిలి , పద్మనాభం, ఆనందపురం మండలాల వ్యవసాయాధికారులు శశికళ, సింహాచలం, సిహెచ్. సంధ్య రత్న ప్రభ, డిఎస్ఒ జగన్నాధం, మూడు మండలాల ఎఎస్ఒలు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే లక్ష్యం

జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కెకె.రాజు

ప్రజాశక్తి- సీతమ్మధార : రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కె.కె.రాజు అన్నారు. శుక్రవారం డ్వాక్రా మహిళలకు నాలుగో విడత వైఎస్ఆర్ సున్నా వడ్డీ రాయితీ విడుదలపై హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ కార్యాలయంలో సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకున్న సిఎం జగన్, దానికి అనుగుణంగా నవరత్న పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జివిఎంసి ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు, పి.ఉషశ్రీ, రెయ్యి వెంకట రమణ, బర్కత్ అలీ, కెవియన్ శశికళ, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు పైడి రమణ, పీలా వెంకటలక్ష్మీ, వక్ఫ్‌బోర్డు జిల్లా ఛైర్మన్ కె.వి బాబా, డైరెక్టర్లు పైడి శ్రీను, లబ్ధిదారులు పాల్గొన్నారు.

49వ వార్డులో గడపగడపకూ..

సీతమ్మధార : అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి, సిఎం జగన్ పనిచేస్తున్నారని వైసిపి ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త నెట్ కాప్ ఛైర్మన్ కేకే రాజు అన్నారు శుక్రవారం 49వ వార్డులో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి భరోసానిచ్చారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ అల్లు శంకరరావు, వార్డు నాయకులు చిన్నారావు, చంద్రశేఖర్, ఢిల్లీ రావు, శకుంతల, సబ్బవరపు శ్రీను, మంగ, అచ్యుత వేణి, భూలక్ష్మి, యన్.కనక, యం.కనక, భవానిశంకర్, పల్లా చైతన్య, ఈశ్వరరావు, అప్పలనాయుడు, సి.హెచ్.శ్రీను, జి.కన్నయ్య, సీనియర్ నాయకులు బోగవల్లి గోవింద్, షేక్ బాజ్జి, ఎం..సునీల్, వెంకటేష్, నేపాల్ శ్రీను పాల్గొన్నారు.



కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ డాక్టర్ సత్యవతి

ఎంఎస్ఎంఇ పార్కులో మహిళా క్లస్టర్ ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి మండలం, కోడూరులో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఇ పార్క్‌లో మహిళల కోసం ప్రత్యేకంగా ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర సహాయ మంత్రి భాను ప్రతాప్ వర్మకు అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బివి.సత్యవతి వినతిపత్రం అందజేశారు. అనంతరం పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ముగిసిన నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లాకి ధన్య వాదాలు తెలియ జేసే కార్య క్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, పార్ల మెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి, ఇతర మంత్రులు, ఎంపీలతో కలిసి ఎంపీ సత్యవతి పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ శాఖలో
కాంట్రాక్టు ఉద్యోగుల తొలగింపు అన్యాయం

ప్రజాశక్తి-అనకాపల్లి : పంచాయతీరాజ్ శాఖలో గత 13 ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న 731 మంది టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లను తొలగిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏపీ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా చైర్మన్ వివి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ నుంచి అన్ని జిల్లాల సూపరింటెండెంట్ ఇంజినీర్లకు టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లను తొలగిస్తున్నట్టు, జీతాలను నిలుపుదల చేస్తున్నట్టు ఆదేశాలు అందాయని తెలిపారు. ఎన్ఆర్ఇజిఎస్ కింద జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ కంప్యూటర్ సెంటరు (డిసిసి)లో పనిచేయడానికి 2009లో 721 మందిని నియమించారని, వీరందరూ ప్రధానంగా పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో పనిచేస్తూ వచ్చారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్ఇజిఎస్‌లో తీసుకొచ్చిన మార్పులు ఆధారంగా వీరిని విధుల నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. 13 ఏళ్లుగా పనిచేస్తున్న వారిని ఒక కలం పోటుతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తొలగించడం దుర్మార్గమన్నారు. తాము అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని చెప్పిన జగన్ ఇప్పుడు 731 మంది కుటుంబాలను రోడ్డున పడేయడం అన్యాయమన్నారు. వీరందరినీ ఇప్పటికే వివిధ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకర్రావు, ఉపాధ్యక్షులు ఆర్ రాము పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యూనియన్ నేత శ్రీనివాసరావు

బీసీలను అవమానించిన జగన్

ప్రజాశక్తి- అనకాపల్లి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేరుకే బీసీలకు అండగా ఉంటామని ప్రకటించి పదవులన్నీ రెడ్ల కేటాయిస్తూ బీసీలను అవమానించారని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు విమర్శించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవి వెనుకబడ్డ గౌడ, బలిజ, యాదవులకు ఇచ్చారని గుర్తు చేశారు. గతంలో వైఎస్ఆర్, నేడు జగన్ రెడ్లకే టీటీడీ చైర్మన్ పదవిని ఇచ్చారన్నారు. టిటిడి చైర్మన్‌గా నియమితులైన కరుణకర్ రెడ్డి కుమార్తె వివాహం క్రైస్తవ సాంప్రదాయంగా జరిగిందని, హిందూ దేవాలయాల్లో క్రైస్తవులకు స్థానం కల్పించడం ఎంతవరకు ఆమోద యోగ్యమని నాగ జగదీష్ ప్రశ్నించారు.

టిటిడి చైర్మన్‌గా బీసీలను నియమించాలి

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్‌గా బీసీలు పనికి రారా అని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. వైసిపి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా బీసీలను టిటిడి చైర్మన్‌గా నియమించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో టీటీడీ చైర్మన్‌గా కాగితం వెంకట్రావు, చదలవాడ కృష్ణమూర్తి, పుట్ట సుధాకర్లను నియమించి బీసీలను గౌరవించినట్లు చెప్పారు. జగన్ అధికారంలోకి రాగానే చైర్మన్‌గా తన సొంత చిన్నాన్న వైవి సుబ్బారెడ్డిని చైర్మన్‌గా నియమించారని, ఇప్పుడు తన సొంత వర్గానికి చెందిన భూమన కరుణాకర్‌రెడ్డిని నియమించి పక్షపాత ధోరణి చూపించారని ఆరోపించారు. ఇది బీసీలను అవమానించి, రాష్ట్రస్థాయి పదవులకు దూరం చేయడం కాదా? అని ప్రశ్నించారు. బీసీలకు కుల కార్పొరేషన్లు, మార్కెట్ కమిటీలు తప్ప టీటీడీ లాంటి రాష్ట్ర పదవులు అందని ద్రాక్షలా మిగిలిపోయాయన్నారు.

14న మినీ జాబ్ మేళా

ప్రజాశక్తి-చోడవరం : అనకాపల్లి మండలం రేబాక పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 14న మూడు కంపెనీలతో మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి టి చాముండేశ్వరరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, ఇంటర్, డిప్లమా, ఐటిఐ చదివిన యువతీ యువకులు ఈ మేళాలో పాల్గొనాలని, మరిన్ని వివరాలకు 8309561123 సంప్రదించాలని ఆయన కోరారు.

నియోజకవర్గ సమస్యలపై కార్యాచరణ తెలపాలి

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పీడిక రాజన్న దొర

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లా సమీక్ష సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలపై అధికారులు చేపట్టిన కార్యాచరణ వివరాలను తెలియజేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పీడిక రాజన్న దొర అధికారులను ఆదేశించారు. శుక్రవారం చోడవరం నియోజకవర్గ అభివృద్ధిపై కలెక్టరేట్లో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభలో తీసుకున్న నిర్ణయాలపై వెంటనే కార్యాచరణ మొదలు పెట్టాలన్నారు. తరువాత చేపట్టిన చర్యలపై ఎప్పటికప్పుడు నివేదికలు (యాక్షన్ టేకెన్ రిపోర్ట్) ఇవ్వాలని సూచించారు. చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు వివిధ శాఖల అధికారుల సహాయ సహకారాలు ముఖ్యమని చెప్పారు. జిల్లా కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి సమీక్షను ప్రారంభిస్తూ ప్రతివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో జిల్లాలోని సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ రాజ్, ముఖ్య ప్రణాళికాధికారి జి. రామారావు, డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ.హేమంత్, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రావణ్ కుమార్, పంచాయతీరాజ్ ఈఈ వీరనాయుడు, గృహ నిర్మాణ శాఖ పిడి రమామణి, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డిపిఒ శిరీష రాణి, ఇతర శాఖల జిల్లా అధికారులు, చోడవరం నియోజకవర్గం అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఇన్‌ఛార్జి మంత్రి రాజన్న దొర

మాట్లాడుతున్న కల్లుగీత కార్మిక సంఘం కార్యదర్శి దేముడు

కల్లుగీత కార్మిక సొసైటీలకు ఎన్నికలు జరపాలి

ప్రజాశక్తి -కె.కోటపాడు : కల్లుగీత కార్మికుల సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, గీత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఎపి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర దేముడు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మిక సొసైటీలకు 2022లో ఎన్నికలు జరపాల్సి ఉండగా, ఇంతవరకు నిర్వహించలేదన్నారు. మేనేజింగ్ కమిటీ పేరు మీద గీత కార్మికుల బయోడేటా సేకరించి ఎన్నికలు జరపకుండా, గీత కార్మికులకు పరిహారం, జీవనోపాధి లేకుండా నాలుగేళ్లగా కాలయాపన చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ఎక్సైజ్ పాత పద్ధతిని కొనసాగించాలన్నారు. యాత కార్పొరేషన్ దగ్గర వైసిపి కార్యకర్తలు బ్రోకరైజ్ చేసి సొసైటీల ఆమోదం లేకపోయినా లోపాకార తీర్మానాలు చేసి చెట్టు ఎక్కలేని వాడికి గుర్తింపు కార్డులు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల గీత వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న నిజమైన గీత కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ విధానాన్ని విడనాడి, గీత వృత్తిదారులను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పలువురు కల్లుగీతకార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

కుళాయిల ద్వారా నీరురాక ఇబ్బందులు

ప్రజాశక్తి-చోడవరం : ఇంటింటి కుళాయిల ద్వారా నీరు సరిగా రాలేదని, దీంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వరలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో వీధి కుళాయిలు ఉన్నప్పుడు పదిమంది ఒకే చోట నీరు పట్టుకున్నా నీరు వచ్చేదని, ప్రస్తుతం ఇంటింటి వేసిన కుళాయిల ద్వారా స్థానిక కోట వీధిలో ఏ ఒక్కరికీ సరిగా నీరు రాకపోవడంతో పేర్కొన్నారు. గంటల తరబడి కుళాయి వద్ద కూర్చోవలసి వస్తుందన్నారు. కుళాయిలు నిర్మించడానికి సిసి రోడ్లు తవ్వేసి వాటిని మరమ్మతు చేయకుండా వదిలేయడం వల్ల రాత్రి సమయంలో వీధుల వెంట నడిచేవారు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే పంచాయతీ అధికారులు ఇంటింటి కుళాయిల ద్వారా సమృద్ధిగా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కుళాయి నుంచి చిన్న ధార వస్తున్న దృశ్యం

ఎన్‌టిపిసి ప్రమాద బాధితులను ఆదుకోవాలని ఆందోళన

మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం ఇవ్వాలని సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి - పరవాడ

సింహాద్రి ఎన్టీపీసీలో గురువారం జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కార్మిక కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, గాయపడ్డ కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎన్‌టిపిసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పరవాడ సినిమా హాల్ జంక్షన్లో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్‌టిపిసి యాజమాన్యం భద్రతా ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యంగా ఉండడం వలనే ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. కనీసం మెయింటెనెన్స్ పనులు కూడా చేపట్టకపోవడంతో కన్వెయర్ బెల్ట్ ట్రాక్ వే కుప్పకూలిందని పేర్కొన్నారు. భద్రతా వైఫల్యం కనిపిస్తుందని, యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

క్షతగాత్రులకు పరామర్శ

అనంతరం ప్రమాదంలో గాయపడ్డ కార్మికులను గాజువాక ఆర్కే హాస్పిటల్‌లో గనిశెట్టి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వాళ్ళ ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లతో మాట్లాడారు. అసిఫ్ అనే కార్మికుడు కుడి చేయి, ఎస్‌కె.యుడికెల్ నడుం దెబ్బతిందని, ఇద్దరికీ సర్జరీ చేస్తారని తోటి కార్మికులు తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలతో పాటు, నష్టపరిహారం చెల్లించాలని, ప్రతి నెలా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పరవాడలో నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు, కార్మికులు

ఎఐటియుసి నిరసన

అనకాపల్లి : ఎన్‌టిపిసిలో కార్మికులు, ఉద్యోగులకు భద్రత కల్పించి, ప్రమాదాలు నివారించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం అనకాపల్లి పట్టణంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కోన లక్ష్మణ మాట్లాడుతూ ఎన్‌టిపిసి ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఓ.శ్రీనివాస్‌రావు, బి.సాంబ, మోహన్, సత్యనారాయణ, ఎమ్.శ్రీను, సిహెచ్. గంగాధర్, టి.దొరబాబు, ఆర్.ప్రసాద్, పాల్గొన్నారు.

ఎండిపోతున్న వరి ఆకు మడులు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : 15 రోజులుగా వరుణుడు ముఖం చాటేయడంతో పలు గ్రామాల్లో రైతులు వేసిన వరి ఆకు మడులు ఎండిపోతున్నాయి. ఆగస్టు నెలలో ముమ్మరంగా వరి నాట్లు సాగాల్సి ఉంది. కానీ వరుణుడు జాడ లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని దిబ్బిడి, బుచ్చయ్యపేట, కండిపూడి, రాజాం, మల్లం, తురకలపూడి, సీతయ్యపేట, చింతపాక తదితర గ్రామాల్లో రైతులు ఎండిపోతున్నా వరి నారు మడ్లను కాపాడుకోవడానికి వ్యవసాయ మోటార్లు, నూతల నుండి నీటిని తోడి తడుపుతున్నారు.

ఎండిపోతున్న వరి నారు

గేటు పడితే నరక యాతన

- పడిగాపులు పడుతున్న వాహన చోదకులు
- పది రోజులుగా రహదారి మూసివేతతో మరింత ఇబ్బందులు
- అత్యవసర పనులకు ఆపద

ప్రజాశక్తి - యలమంచిలి

యలమంచిలి మున్సిపాలిటీ పరిధి రామనగర్ రైలు గేటు పడిందంటే నరక యాత్ర అవుతోంది. యలమంచిలి మున్సిపాలిటీ నుండి విశాఖవైపు ప్రయాణం చేయాలంటే ఉత్తర, పడమరల్లో ఉన్న ఏదో ఒక రైలు గేటు దాటాల్సిందే! ఈ రైలు మార్గంలో నిత్యం అప్ అండ్ డౌన్ రైళ్ళు, గూడ్స్ రైళ్లతో కలుపుకుంటే సుమారు 115 ప్రయాణిస్తున్నాయి. తుని-విశాఖపట్నం మార్గంలో ఒక్క యలమంచిలిలో మాత్రమే రెండు రైలు గేట్లు ఉన్నాయి. మిగిలిన చోట్ల అండర్ పాస్, రోడ్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించారు. కొక్కిరాపల్లి దగ్గర జాతీయ రహదారి కలిపే రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో అవాంతరాలు ఏర్పడి సుమారు 15 ఏళ్ల అవుతుంది. ఎంతమంది కాంట్రాక్టర్లు, ప్రభుత్వాలు మారినా బ్రిడ్జి మాత్రం పూర్తి కాలేదు.

ప్రస్తుత సమస్య

గత పదిరోజులుగా రామనగర్ రైలు గేటు నుండి రైల్వే స్టేషన్ రోడ్డుకు 15వ ఆర్థిక సంఘం నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టారు. రోడ్డుమీద ప్రయాణాలు సాగకుండా బారికేడ్లు నిర్మించి రోడ్డును బ్లాక్ చేశారు. దీంతో ఈ మార్గంలో గేటుకు పడమరగా ఉన్న సుమారు 7 గ్రామాల ప్రజలు రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్డు పూర్తి చేసి సుమారు 5 రోజులవుతున్నా కొత్త రోడ్డు తడపడానికి బారికేడ్లు తొలగించలేదు. పదిరోజులుగా గేటుగుండా ప్రయాణించేవారంతా ఓ రెండు కిలోమీటర్ల దూరంలోని ఎర్రవరం అండ పాస్ ద్వారా పాత జాతీయ రహదారికి చేరుకొని అక్కడి నుంచి యలమంచిలి చేరుకుంటున్నారు. రేపో మాపో గేటు తెరుస్తారని ఆశిస్తున్న ప్రయాణికులకు మరో ఎదురు దెబ్బ తగిలింది. గేటు దగ్గర ట్రాక్ రిపేరు వర్కు శుక్రవారం ప్రారంభించారు. రిపేరు ఎప్పుడు పూర్తవుతుందో తెలియని పరిస్థితి. ప్రయాణికులు మాత్రం విసుగెత్తి పోతున్నారు.

మూసి ఉన్న రామ్‌నగర్ గేట్ (ఫైల్‌ఫోటో)

ఇన్ని రోజులు ఎప్పుడూ మూయలేదు

పొలం వెళ్లాలంటే పశువుల్ని గేటు దాటించాలి. మనుషులకే దారిలేదు. పశువుల దాణాకి, పచ్చిగడ్డికి ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఇన్ని రోజులు గేటు మూసి ఉండడం నేనెప్పుడూ చూడలేదు.

- ఆడారి ఆదిమూర్తి, తులసీనగర్, యలమంచిలి

అత్యవసర సేవలకు ఇబ్బంది

కూరగాయలు, మందులు తెచ్చుకోవాలన్నా ఈ గేటులోంచే వెళ్లాలి. పాము కాటు, గుండె జబ్బులు, పురిటి నొప్పులు, అత్యవసర వైద్య సేవలు అందాలంటే గేటులోంచి వెళ్లడం అసాధ్యమైపోతోంది. గేటు వేస్తే కనీసం 15 నిమిషాలు మూసేస్తున్నారు.

- వరలక్ష్మి, రామ్‌నగర్, యలమంచిలి

ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహాంజలి సంస్థ సభ్యులు

పసిపిల్లల వైద్యానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వడ్డాది : రోజులు వయస్సు ఉన్న పసి పిల్లల వైద్యానికి విజయరామరాజుపేట స్నేహాంజలి ఫర్ పూర్ ఆర్గనైజేషన్ వారి ఆర్థిక సహాయం అందజేశారు. చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన జొన్నడ శ్యామలకు ఏడో నెలలోనే ప్రసవించి ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చింది. పిల్లలకు షీలానగర్ కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం పిల్లల పరిస్థితి బాగాలేకపోవడంతో వెంటిలేటర్ మీద వైద్యం జరుగుతుంది. ఇద్దరు పిల్లలకు రూ.6 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు చెప్పారు. అయితే పిల్లల తల్లిదండ్రుల వద్ద అంత డబ్బు లేదు. వారికి ఎటువంటి ఆదాయం లేదు. ఆసుపత్రి ఖర్చులకే చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే స్నేహాంజలి సంస్థ రూ.10వేలు సమకూర్చడంతో పాటు వాట్సాప్ స్టేటస్‌ల ద్వారా మానవతామూర్తులకు విషయం తెలియజేసింది. దీంతో అంబేద్కర్ గురుకులం పూర్వ విద్యార్థులతో పాటు స్వేరోస్ నెట్వర్క్ సభ్యులు ఆర్థిక సాయం అందించారు. మొత్తం రూ.66,261 స్నేహాంజలి ఫర్ పూర్ ఆర్గనైజేషన్ ద్వారా పిల్లల తండ్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు నేతల బోగేష్, పూడి నగేష్, బోయిన కామరాజు, తోటాడ శివాజీ, రావాడ తలుపులయ్య, భేటీ ఆనంద్, స్వేరోస్ ఆర్గనైజేషన్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకరాజు స్వేరో పాల్గొన్నారు.

మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్‌కు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్- 2023 పరీక్షకు 8వ తరగతి విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్టు ప్రభుత్వ పరీక్షల కార్యాలయం సంచాలకులు డి దేవానంద రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ 3న రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. 8వ తరగతి చదువుతున్న ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో, వసతి సౌకర్యాలు లేని ఆదర్శ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు దీనికి అర్హులని పేర్కొన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.50 లక్షల లోపు ఉండాలని, జనరల్, బిసి విద్యార్థులకు పరీక్ష రుసుము రూ.100, ఎస్సీ ఎస్టీలకు రూ.50 చెల్లించాలని తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ సెప్టెంబర్ 15, పరీక్ష రుసుము చెల్లించేందుకు చివరి తేదీ సెప్టెంబర్ 16 అని, ప్రింటెడ్ నామినల్ రోల్స్, ధ్రువపత్రాలు సంబంధిత జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించేందుకు సెప్టెంబర్ 19 ఆఖరి తేదీ అని పేర్కొన్నారు. ఇతర వివరాలకు www.bse.ap.gov.in ద్వారా తెలుసుకోవాలన్నారు.

దాతల సాయం కోసం ఎదురుచూపు

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : అనారోగ్యంతో బాధపడుతున్న బుచ్చయ్యపేట మండలం పాత కొండెంపూడికి చెందిన ఆది సత్యనారాయణ దాతల సాయం కోసం ఎదురు చూస్తున్నారు. సత్యనారాయణ మే నెలలో మామిడి కాయలు కోస్తూ చెట్టుపై నుండి జారి పడిపోయాడు. నడుముకు బలమైన గాయం తగిలింది. కుటుంబసభ్యులు విశాఖలోని ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించారు. ఇతనిపై భార్య, ఇద్దరు పిల్లలు ఆధారపడి వున్నారు. ప్రస్తుతం మంచానికే పరిమితమయ్యాడు. కుటుంబ పోషణ, వైద్య ఖర్చుల కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో దాతలు ముందుకు వచ్చి తమను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. సాయం చేసే వారు సెల్ నెంబర్ 9550609972కి సంప్రదించాలని కోరారు.

మంచంపై ఉన్న బాధితుడు సత్యనారాయణ

ప్రత్యేక మలేరియా వైద్య శిబిరాలు నిర్వహించాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి

జిల్లాలో మలేరియా కేసులు విజృంభిస్తున్నాయని, ఏజెన్సీకి ఆనుకొని ఉన్న గిరిజన గ్రామాల్లో పరిస్థితి మరీ అధ్వానంగా ఉందని, గ్రామాల్లో ప్రత్యేక మలేరియా వైద్య శిబిరాలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పారిశుధ్య లోపం, దోమల నివారణ చర్యలు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. గ్రామపంచాయతీలను పూర్తిగా విస్మరించిందని, నిధులు దారిమళ్లిందని, పారిశుధ్య పనులు జరగడం లేదని విమర్శించారు. దీంతో ప్రజలు డెంగీ, మలేరియా జ్వరాల బారిన పడుతున్నారన్నారు. జ్వరాలతో బాధపడుతున్న 2.2 లక్షల మంది నుంచి రక్త నమూనాలు సేకరించిన మలేరియా విభాగం సిబ్బంది, వీరిలో కేవలం 98 మంది మాత్రమే మలేరియా బారినపడినట్టు కాకి లెక్కలు చెబుతున్నారని పేర్కొన్నారు. మరో 1194 మంది నుంచి సేకరించిన రక్త నమూనాలకు డెంగీ నిర్ధారణ పరీక్షలు జరపగా 156 మందికి పాజిటివ్‌గా రిపోర్టులు వచ్చాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. గతేడాదితో పోలిస్తే మలేరియా, డెంగీ కేసులు పెరిగాయన్నారు. ఇవి ప్రభుత్వ ఆసుపత్రిలో లెక్కలు మాత్రమేనని, నిజానికి ప్రైవేటు ఆసుపత్రుల్లో వేలసంఖ్యలో మలేరియా, డెంగీ రోగులకు వైద్యం అందిస్తున్నారని పేర్కొన్నారు. యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక మలేరియా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు వైద్య సేవలు అందించాలని వెంకన్న డిమాండ్ చేశారు.

రిలయన్స్ మాల్‌లో తనిఖీలు చేస్తున్న అధికారులు

పలు షాపుల్లో ఆహార కల్తీ నియంత్రణ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-చోడవరం : ఆహార భద్రత కమిషనర్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ల ఆదేశాలు మేరకు ఆహార కల్తీ నియంత్రణ జిల్లా అధికారి జి.వి.నందాజీ సారథ్యంలో శుక్రవారం చోడవరంలో రిలయన్స్ స్మార్ట్, శ్రీవెంకట రమణ ఎంటర్ ప్రైజెస్, ఉప్పల వెంకటేశ్వర హోల్ సేల్ (ఆయిల్)లో తనిఖీలు నిర్వహించారు. రిలయన్స్ స్మార్ట్‌లో పప్పులు శాంపిల్స్ తీశారు. మిగిలిన రెండు దుకాణాల్లో శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా ఆహార కల్తీ నియంత్రణ జిల్లా అధికారి నందాజీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని, శాంపిల్స్ హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపుతామని చెప్పారు. ల్యాబ్ నుండి వచ్చే నివేదిక ఆధారంగా చర్యలు ఉంటాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆహార కల్తీ నియంత్రణ ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్, తూనిక కొలతలు శాఖ ఇన్‌స్పెక్టర్ భాస్కరరావు పాల్గొన్నారు.

పశువులకు ముద్దచర్మ వ్యాధి నిరోధక టీకాలు

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని నాగయ్యపేట, సీతంపేట గ్రామాలలో శుక్రవారం 350 పశువులకు ముద్ద చర్మ వ్యాధి టీకాలు వేశారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి కెహెచ్‌పి మంజుషారాణి మాట్లాడుతూ 4 నెలల వయసు దాటిన పశువులన్నింటికీ ఈ టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. మండలంలో 6 వేల టీకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు రైతు భరోసా కేంద్రాల పశు వైద్య సహాయకులను సంప్రదించి టీకాలు వేయించుకోవాలని సూచించారు.

కొబ్బరి మొక్కల నాటివేత

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని బంగారమ్మపాలెం గ్రామంలో స్థానిక సర్పంచ్ దాడి లావణ్య కన్నం నాయుడు ఆధ్వర్యంలో శ్మశాన వాటికలో శుక్రవారం కొబ్బరి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద 70 మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంగటి సూరిబాబు, వార్డు సభ్యులు బత్తిన కోటేశ్వరరావు, విఆర్‌పి దొడ్డి నాగు, వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

83వ వార్డులో 'మహాశక్తి'

ప్రజాశక్తి-అనకాపల్లి : జివిఎంసి 83వ వార్డు పరిధి మళ్ల వీధి, పెద్ద వీధుల్లో టిడిపి వార్డు ఇన్‌ఛార్జి బొద్దపు ప్రసాద్ ఆధ్వర్యాన శుక్రవారం మహాశక్తి కార్యక్రమం చేపట్టారు. ఇందులో పాల్గొన్న టిడిపి బీసీ సాధికారత సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ల సురేంద్ర మహాశక్తి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నర్సీపట్నం జడ్పిటిసి సుంకర రమణమ్మ, టీడీపీ నాయకులు పోలిమేర ఆనంద్, బీశెట్టి హేమా, యాంద్ర రామకృష్ణ, కొణతాల రత్న కుమారి, ఆడారి మంజు, కాయల ప్రసన్న, కొట్ని ఉమా, సత్యవతి, బత్తుల లక్ష్మీ, తులసీ, పిట్ల రాజు, తలారి లక్ష్మి ప్రసాద్, దొడ్డి రాము, పైలా గోపీ, బెల్లాన శ్రీనివాసరావు, పోలాకి రమేష్, షేక్ రియాజ్, భాను చంద్ర అఖిల్, నరసింహమూర్తి పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎంపిపి సూర్యకుమారి తదితరులు

పిహెచ్‌సి అభివృద్ధిపై సమీక్ష

ప్రజాశక్తి-సబ్బవరం : సబ్బవరం పిహెచ్‌సి అభివృద్ధిపై ఎంపిపి బోకం సూర్యకుమారి రాము నాయుడు అధ్యక్షతన శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి వైస్ చైర్మన్ బొడపాల అప్పారావు, ఎంపీడీఓ రమేష్ నాయుడు, వైద్యాధికారి చక్రవర్తి, వైసిపి నాయకులు కోటాన రాము, సబ్బవరపు ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పిడిటి ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ అనకాపల్లి డిపో అధ్యక్షులు జివి రమణ అధ్యక్షతన జరిగిన అనకాపల్లి ఏపిఎస్ ఆర్టీసీ పిడిటి ఎంప్లాయిస్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నికైంది. కమిటీ అధ్యక్షుడుగా పి.రాజేశ్వరరావు, కార్యదర్శిగా జివి రమణ, కోశాధికారిగా పిఎన్‌విఎస్‌ఎస్ ప్రసాద్, జాయింట్ సెక్రటరీ వైవిఎస్ కుమార్, పి ప్రసాద్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం నాయకులు భానుమూర్తి, సుభాకర్, బాసురి కృష్ణమూర్తి, డివిల్ రాజు, డిఎన్ మూర్తి, బీవీఎస్ నారాయణ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-దేవరాపల్లి : స్థానికంగా నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు అన్నారు. మండల కేంద్రంలోని రాజుల వీధిలో విద్యుత్ స్తంభాల వైర్లు కిందకి వేలాడి ప్రమాదకర పరిస్థితుల్లో ఉండడాన్ని స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆయన శుక్రవారం విద్యుత్ శాఖ సిబ్బందితో కలిసి కాలనీలో పర్యటించారు. తక్షణమే సరి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రెండు రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కిలపర్తి హామీ ఇచ్చారు.

మాట్లాడుతున్న మాజీ ఎంపిపి భాస్కరరావు

పారదర్శకంగా సంక్షేమ పథకాలు

డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు

ప్రజాశక్తి-నక్కపల్లి:లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పారదర్శకతతో అమలు చేస్తుందని, రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా మరలా వైసిపి విజయం సాధిస్తుందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. శుక్రవారం సాయంత్రం అమలాపురం నుంచి మాడుగుల వెళుతూ నక్కపల్లి వైసిపి కార్యాలయం వద్ద ఆగారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. సున్నా వడ్డీ ద్వారా గడచిన మూడేళ్లలో రూ.3,615 కోట్లు, ఈ సంవత్సరం రూ 1,353.76 కోట్లు రుణాలను మొత్తం రూ.4,968 కోట్లను మహిళల అభ్యున్నత కోసం కేటాయించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, రైతు భరోసా, చేయూత ఇలా ఏ పథకమైనా మధ్యవర్తుల్లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తూ పాలనలో పారదర్శకంగా తమ ప్రభుత్వం వుందన్నారు.టిడిపి పాలనలో జన్మభూమి కమిటీలు, కొంతమంది ఆ పార్టీ కార్యకర్తలు లబ్ధిదారుల నుంచి లంచాలు వసూలు చేసే వారని, పైసలిస్తే తప్ప పనులు చేసే వారు కాదని ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రజలు, లబ్ధిదారులు గమనించాలని సూచించారు. ఇప్పుడున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగన్ సీఎం కావాలని పేర్కొన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ప్రతీ నెలా ఒకటో తేదీనే వారింటికి పెన్షన్ అందజేస్తున్న ఘనత తమదేనన్నారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారి పోయాయని తెలిపారు. తల్లిదండ్రులు, పిల్లలు ప్రభుత్వ పాఠశాలలవైపే చూస్తున్నారన్నారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, ఎంపిపి ఏనుగుపల్లి రత్నం, వైస్ ఎంపిపిలు వీసం నానాజీ, వెలగా

బూడిని సత్కరిస్తున్న నాయకులు

ఈశ్వరరావు, పిఎసిఎస్ పర్సన్ ఇన్ఛార్జి అయినంపూడి మణిరాజు, వైసిపి నాయకులు కొల్లాటి బుజ్జి, కొప్పిశెట్టి హరిబాబు, గంటా తిరుపతిరావు, తళ్ల భార్గవ్, మనబాల తాతారావు, ఎల్లేటి సత్యనారాయణ, అల్లాడ కొండ, తదితరులు డిప్యూటీ సీఎంకు ఉపమాక వెంకన్న జ్ఞాపకను అందజేసి సత్కరించారు.

సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

స్పందనలో వివాదాలు పరిష్కారం

ప్రజాశక్తి-కోటవురట్ల: తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండల ప్రత్యేక అధికారి అరుణశ్రీ, తహసిల్దార్ జానకమ్మ, ఆధ్వర్యంలో పలు పౌర వివాదాల పరిష్కారం చేపట్టారు. కొడవటిపూడి గ్రామానికి సంబంధించి వనిమల బాబ్జి సమీపంలో పొలాలకు వెళ్లే దారి వివాదం, కునిశెట్టి తమ్మారావు తండ్రి కొండయ్య, కుమారుల భూమి పంపకం వివాదం పై అధికారులు స్పందనలో పరిష్కారం కోసం ప్రయత్నించారు. అదేవిధంగా రామచంద్ర పాలెం గ్రామంలో అన్నదమ్ముల మధ్య ఇంటి స్థల వివాదంపై వచ్చిన ఫిర్యాదు ను పరిశీలించారు. ఇరువర్గాల మధ్య సఖ్యత కుదరక పోవడంతో సమగ్ర సర్వే నిర్వహించి పరిష్కరించనున్నట్లు తహసీల్దార్ జానకమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో కాశీ విశ్వనాథరావు, స్థానిక ఎస్సై నారాయణరావు, ఆర్ఐ ఉర్ధవరావు, ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న పోలీసులు

వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-గొలుగొండ:వాహనదారులు తప్పని సరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని నర్సీపట్నం మోటారు వెహికల్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ ఎన్‌విఆర్. మూర్తి పేర్కొన్నారు. మండలంలోని కృష్ణదేవిపేటలో శుక్రవారం వాహనాలను తనిఖీ చేసి పలు కేసులు నమోదు చేశారు. అనంతరం ఆటో డ్రైవర్లతో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాహనదారులు తప్పని సరిగా ఇన్సూరెన్స్, లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు స్థల పరిశీలన

స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణానికి ఎన్‌ఎఫ్‌బి ఎన్‌డిసి జ్ఞాన వేణి, మెరైన్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ శివశంకర్, తదితర అధికారులు శుక్రవారం పెద తీనార్ల పంచాయతీ శివారు దొండవాక, చందనాడ సముద్ర తీరంలో పర్యటించి ప్రతిపాదిత స్థలాలను పరిశీ లించారు. నక్కపల్లి మండలానికి ప్రభుత్వం ఫిష్ ల్యాండింగ్ సెంటర్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు దొండవాక, చందనాడ రెవిన్యూ పరిధిలో స్థలాన్ని స్థానిక రెవెన్యూ అధికారులు ఎంపిక చేసి కలెక్టర్‌కు నివేదించారు. రెండు గ్రామాల్లో ఎంపిక చేసిన స్థలంలో అధికారులు పర్యటించి స్థలాన్ని పరిశీలించారు. ఫిష్ లాండింగ్ సెంటర్ ఏర్పాటుకు స్థలం అందుబాటులో ఉండడంతో మ్యాప్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంబేద్కర్, పెదతీనార్ల ఎంపిటిసీ సభ్యులు మెరుగు నాగేశ్వరరావు, రెవెన్యూ అధికారులు, మత్స్యకార నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్పేసెస్ కళాశాల విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-పాయకరావుపేట:స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాలలో బీకాం (2020-23 సంవత్సరం) డిగ్రీ పూర్తి చేసిన కుమారి పి.సాయి వాణి ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో ద్వితీయ ర్యాంకును సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థినిని కళాశాల అధినేత సిహెచ్. వి.కే. నరసింహారావు, కళాశాల జాయింట్ సెక్రెటరీ సిహెచ్ విజయ్ ప్రకాష్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వీర్రాజులు అభినందించారు.

విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపల్

మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి ఉదయశ్రీ

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

- మండల ప్రత్యేక అధికారి ఉదయశ్రీ

ప్రజాశక్తి -కోటవురట్ల: మండలంలో చేపడుతున్న జగనన్న గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి ఉదయశ్రీ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఇంజినీర్లు, కార్యదర్శులు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జగనన్న గృహ నిర్మాణదారులకు మెటీరియల్, బిల్లులు సకాలంలో అందజేయాలని తెలిపారు. నిర్మాణాలు మొదలు పెట్టని వారి గృహాలు రద్దుచేసి అర్హత కలిగిన లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. వృధాగా ఉన్న జగనన్న లేఔట్ కాలనీ స్థలాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో కాశీ విశ్వనాథరావు, ఈఓపిఆర్‌డి సుబ్రహ్మణ్యం, హౌసింగ్ ఏఈ జగదీశ్వరరావు, పలువురు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

పలు చోట్ల 'నా భూమి-నా దేశం'

ప్రజాశక్తి- యంత్రాంగం

'నా మట్టి - నాదేశం' వారోత్సవాల్లో భాగంగా శు క్రవారం పలు చోట్ల మొక్కలు నాటారు. అమర వీరులకు నివాళులు అర్పించారు.

కశింకోట: నాదేశం - నాభూమి కార్యక్రమంలో భాగంగా కశింకోటలో శు క్రవారం వైస్ ఎంపిపి పెంటకోట జ్యోతి, ఇన్‌ఛార్జి మండల విస్తరణ అధికారి ఎన్.రమేష్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంత్రి జయరజని, వైసిపి నాయకులు పెంటకోట శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కశింకోటలో మొక్కలు నాటుతున్న వైస్ ఎంపిపి జ్యోతి

యలమంచిలి : 'నా మట్టి - నాదేశం' వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక స్టేషన్‌రోడ్డు హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్ల రమాకుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.వీరయ్య, వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, ఆరెపు గుప్తా, పిఏసిఎస్ చైర్మన్ మళ్ల కొండబాబు, కౌన్సిలర్లు, మేనేజర్ ప్రభాకరరావు, సంతోష్, టిపిఒ శ్రీలక్ష్మి, ఆర్‌ఓ నీలిమ పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని బోయిల కింతాడలో ఎన్ఆర్ఈజిఎస్ ఆధ్వర్యంలో నేతల్లికి నమస్కారం వీరులకు వందనం శిలాఫలకాన్ని స్థానిక సర్పంచ్ బూరె బాబురావు ఆవిష్కరించారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో అన్నం రామనాయుడు, బొబ్బిలి రాము, పంచాయతీ కార్యదర్శి జామి అప్పారావు పాల్గొన్నారు.

సబ్బవరం : సబ్బవరం పంచాయతీ, శివాలయం ఆవరణలో సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు ఆధ్వర్యంలో శిలాఫలకాన్ని ఎంపిపి బోకం సూర్యకుమారి, ఎంపిడీవో రమేష్ నాయుడు, జిల్లా పరిషత్ సీఈవో ఆవిష్కరించారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో జెడ్‌పి వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, ఇఒపిఆర్‌డి మహేష్, వైసిపి నాయకులు కోటాల రాము, సబ్బవరపు ముత్యాల నాయుడు, బోకం రామనాయుడు, నారాయణమూర్తి, సబ్బవరం-2 ఎంపిటిసి దేముడుబాబు, వైస్ సర్పంచ్ మండల లక్ష్మణ పాల్గొన్నారు.

గొలుగొండ: మండలంలోని జోగుంపేట గ్రామంలో శు క్రవారం నా భూమి నా దేశం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి దేశ నాయకులను స్మరించుకుంటూ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జక్కు నాగమణి, సర్పంచ్ జువ్వల లక్ష్మి, మాజీ సర్పంచ్ చిటికెల వరహాలబాబు, ఉప సర్పంచ్ లాలం స్వామి నాయుడు, జువ్వల దేముడు, సచివాలయ సిబ్బంది శేఖర్, వాలంటీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నక్కపల్లి :నక్కపల్లిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు నా మట్టి - నా దేశం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద సర్పంచ్ జయ రత్నకుమారి, ఎంపిడీవో శ్రీనివాసరావు, ఏవో సీతారామరాజులు మొక్కలు నాటారు. స్థూపం వద్ద వీరులకు వందనం చేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

కోటవురట్ల:ఆజాదికా అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలంలో పాములవాక, రామన్నపాలెం, పీకే పల్లి, ఏఎస్‌పేట, చిన్న బొడ్డేపల్లి గ్రామాలలో నా మట్టి నా దేశం కార్యక్రమం చేపట్టారు. ఎంపిడీవో కాశీ విశ్వనాథరావు మొక్కలు నాటారు. వైసిపి మండల అధ్యక్షులు కిల్లాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఓపిఆర్డి సుబ్రహ్మణ్యం, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

చీడికాడ: మండల కేంద్రంతో పాటు బయలుపూడి గ్రామాలలో నా భూమి నా దేశం కార్యక్రమును నిర్వహించారు. చీడికాడ సర్పంచ్ గాలి సామాలమ్మ, బయలుపూడి సర్పంచ్ జాజిమొగ్గలా గంగతల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. చీడికాడ గ్రామంలో 75 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్ వంటాకు గోవిందు, టెక్నికల్ అసిస్టెంట్ ఎర్నాయుడు, ఎంపిటిసి గాడి నాగరత్నం, పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

పశువైద్య శిబిరం

ప్రజాశక్తి-రోలుగుంట:మండలంలోని కుంచుగుమ్మల గ్రామం లో శుక్రవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ బండారు, గ్రామ పెద్దలు పెంటయ్య దొర ఈ శిబిరాన్ని ప్రారంభించారు. 30 పశువులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సుమారు 85 పశువులకు వ్యాధి నివారణ టీకాలు, నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి నూకేశ్వరరావు, పశు సంవర్ధక సహాయకుడు శివ, సిబ్బంది పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న క్యాబ్ డ్రైవర్లు

ఫైనాన్స్ వేధింపులు ఆపాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : డ్రైవర్లను వాయిదాల పేరిట వేధిస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని విశాఖ క్యాబ్ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు బి.జగన్ విమర్శించారు. వేధింపులకు వ్యతిరేకంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం విశాఖ క్యాబ్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020లో కరోనా వైరస్ కారణంగా అనేక ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు కమర్షియల్ కార్లకు మారిటోరియం సదుపాయాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. అంటే దాని అర్థం అప్పుడున్న ఆర్థిక సంక్షోభం వల్ల కట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నవాళ్లకు కొన్ని నెలలు మినహాయింపు ఇచ్చి. చివరి సంవత్సరంలో కలిసేలా సదుపాయాన్ని కల్పించారని తెలిపారు. కానీ ఇప్పుడు కార్లకు ఫైనాన్స్ ఇచ్చిన కొన్ని సంస్థలు ఒక వాయిదాకి రెండు వాయిదాలుగా వసూలు చేస్తున్నాయన్నారు. ఒక వ్యక్తి 5 నెలలు ఇఎంఐలు కరోనా లాక్‌డౌన్‌లో కట్టకపోతే దాన్ని ఇప్పుడు 5 ఇఎంఐలకు బదులు 10 ఇఎంఐలుగా కట్టాలని ఒత్తిడి తెస్తున్నారన్నారు. దీంతో డ్రైవర్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని ఫైనాన్స్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.శీనివాస్, కె.పోలినాయుడు, కమిటీ సభ్యులు శరత్, నాయుడు, కృష్ణ, మనోహర్, రామ్మోహన్ పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితునికి జైలు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: గత ఏడాది జరిగిన రెండు చోరీ కేసులలో నిందితుడికి న్యాయ స్థానం ఏడాది జైలు శిక్ష విధించిందని నర్సీపట్నం పట్టణ సిఐ నమ్మి గణేష్ తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం.. గత ఏడాది జూలై 15న నర్సీ పట్నం మున్సిపాలిటీలోని పెదబొడ్డేపల్లి ఆంధ్రా బ్యాంక్ నుండి పెద బొడ్డేపల్లికి చెందిన మునగపాక లక్ష్మీనారాయణ మూర్తి నగదును విత్ డ్రా చేసుకొని వస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకొని పోయారన్నారు. అదే విధంగా మరో కేసులో గంగు ప్రసాద్ ఇంటిలో బంగారు నగలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని, పట్టణ పోలీసు స్టేషన్లో ఇరువురు. బాధితులు ఫిర్యాదు చేశారన్నారు. కేసులు నమోదు చేసిన పట్టణ పోలీసులు పట్టణ సీఐ ఆధ్వర్యంలో ఎస్సై గోవిందరావు విచారణ చేపట్టారు. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు గ్రామానికి చెందిన అల్లిమెల్లి కిశోర్ కుమార్‌ను నిందితుడుగా గుర్తించి అతడిని అరెస్టు చేసి దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరిచారు. నిందితుడికి న్యాయస్థానం ఏడాది జైలు శిక్ష విధించినట్లు పట్టణ సీఐ నమ్మి గణేష్ తెలిపారు.

నినాదాలు చేస్తున్న రైతులు

14న ఆర్‌డిఒ కార్యాలయ ముట్టడి

ప్రజాశక్తి-రోలుగుంట: ఈనెల 14న నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని రోలుగుంట మండలం వడ్డిప, శరభవరం, రత్నంపేట గ్రామాల దళిత ప్రతినిధులు చలపతి అప్పలరాజు, సహదేవుడు యాదగిరి దాసు కోరారు. గురువారం రాత్రి జరిగిన సమావేశంలో రత్నంపేటలో భూములు, వడ్డిపలో నిరుద్యోగం, తదితర సమస్యలపై చర్చించారు. ఈ సమస్యలపై ముట్టడించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి దళిత సంఘాల ప్రతినిధులు హాజరవుతారన్నారు.

ఘనంగా గ్రంథాలయ సంస్థల పెన్షనర్ల మహాసభ

మాట్లాడుతున్న మల్లేశ్వరరావు, వేదికపై ఎంవిఎస్.శర్మ, త్రిమూర్తులు తదితరులు

ప్రజాశక్తి -కలెక్టరేట్ : నగరంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ద్వితీయ మహాసభ, విశాఖ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం జరిగాయి. ముఖ్య అతిథిగా ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ హాజరై మాట్లాడారు. గ్రంథాలయాలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఖరిని వివరించారు. స్వాతంత్ర్యోద్యమంతో ఎటువంటి సంబంధమూ లేని వారు ఇప్పుడు గ్రంథాలయాలను తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలని చూస్తున్నారని అన్నారు. గ్రంథాలయాల స్థానిక హోదాను యథాప్రకారం కొనసాగించాలని డిమాండ్ చేశారు. విశాఖలోని జిల్లా గ్రంథాలయ సంస్థ స్థల పరిరక్షణ కోసం జరిగిన పోరాటాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.మల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం గ్రంథాలయాల ఉనికి ప్రమాదంలో పడిందన్నారు. రాష్ట్రానికి కేంద్ర గ్రంథాలయం లేకుండా పోయిందన్నారు. విశాఖ నగరంలో రూ.100 కోట్ల విలువైన గ్రంథాలయ స్థలాన్ని దాదాపు దశాబ్ద కాలం పాటు ఉద్యమాలు చేసి నిలుపుకోగలిగినా ఈనాటికీ భవన నిర్మాణం జరగలేదన్నారు. సిబ్బంది నియామకానికి సంబంధించి 48 సంవత్సరాల క్రితం పెట్టిన బ్యాన్ ఈనాటికీ కొనసాగుతోందన్నారు. రాష్ట్రంలో 2022 ఏప్రిల్ నాటికి 1012 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఇటీవల ప్రభుత్వం శాలరీ పెన్షన్ గ్రాంట్ తగ్గించడం వల్ల సెస్ వసూలు కాని జిల్లాలలో పెన్షన్లు, జీతాలు పొందలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 400 కోట్లు సెస్సు బకాయిలు ఉన్నాయన్నారు. రూ.105 కోట్లు పైబడి ప్రభుత్వం ఇవ్వవలసిన గ్రాంట్ బకాయి ఉందన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. సమావేశంలో సంఘం విశాఖ అధ్యక్షులు కె.త్రిమూర్తులు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్‌సిహెచ్.వెంకటరావు, ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి.డి.ప్రసాదరావు, పౌర గ్రంథాలయ సేవా సమితి అధ్యక్షులు బిఎల్.నారాయణ, వి.వి.రమణ, కె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పలువురు సీనియర్ పెన్షనర్లను సత్కరించారు.

ఆరంభంలోనే రైతులకు కష్టాలు

-కాన రాని వానలు -ఎండుతున్న వరి పొలాలు

ప్రజాశక్తి-మాడుగుల: కొద్ది రోజులుగా వర్షాలు లేక పోవడంతో నాట్లు వేసిన వరి పొలాలు ఎండిపోతున్నాయి. అల్ప పీడనం కారణంగా రెండు వారాలు కిందట భారీ వర్షాలు కురవడంతో, అనేక గ్రామాలలో వరి నాట్లు ముమ్మరంగా సాగాయి. కానీ, ఆ తరువాత వర్షాలు కురవక పోవడంతో వరి నాట్లు వేసిన పొలాలలో నీరు లేక ఎండి పోతున్నాయి. దీంతో, ఆరంభంలోనే రైతు కష్టాలు మొదలు అయ్యాయి. మాడుగుల మండలంలో పెద్దేరు జలాశయం మినహా మిగిలిన నాలుగు జలాశయాల పరిధిలో కాలువలు లేక నీరు సక్రమంగా అందడం లేదు. తాచేరు రిజర్వాయర్ నుండి రావలసిన నీరు పూర్తిగా సరఫరా కా లేదు. జలాశయం సమీప గ్రామాలకు సైతం నీరు అందక పోగా, మాడుగుల పంట పొలాల సాగు ప్రశ్నార్థకంగా మారింది. గేట్లు మరమ్మత్తులు, కాలువలు పని చేయక పోవడంతో ఆరంభ దశ లోనే వరి సాగు ప్రశ్నార్థకంగా మారింది. మరో పక్క ఒకే సారి నాట్లు వేస్తుండంతో కూలీల కొరత భారీగా ఏర్పడింది విద్యుత్ సైతం పూర్తి సరఫరా కాక పోవడంతో స్వంతంగా బోర్లు వున్న రైతులకు సైతం వారి పొలాలకు పూర్తి స్థాయిలో నీరు అంద లేదు. ఈ నేపథ్యంలో రైతులు గగ్గోలు పెడుతున్నారు. కొందరు ట్యాంకర్ల ద్వారా నీరు తెచ్చుకుని నాట్లు వేసిన పొలాలకు నీరు అందిస్తున్నారు. ఈ ఏడాది కష్ట కాలంగా కనబడుతుందని గగ్గోలు పెడుతున్నారు.

నీరు లేక ఎండిపోతున్న వరి చేను

'మధ్యాహ్న భోజనం' పక్కాగా అమలు చేయాలి

ప్రజాశక్తి-నక్కపల్లి: మండలంలో కాగిత, చిన్న దొడ్డిగల్లులో పాఠశాలలను శుక్రవారం ఎండీఎం జిల్లా కో ఆర్డినేటర్ కె.శ్రీనివాసరావు ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా కాగిత ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని, స్టోరేజ్ పాయింట్‌ను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అనంతరం చినదొడ్డిగల్లు హైస్కూల్‌ను సందర్శించి మధ్యాహ్న భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం ప్రతిరోజు విద్యార్థులకు ఆహారం అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థి పాఠశాలల్లో భోజనం చేసే విధంగా చూడాలన్నారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పలు పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించి ఎంఈఓ నరేష్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజన పథకం పక్కాగా అమలు అయ్యే విధంగా పర్యవేక్షించాలని సూచించారు.

భోజనాన్ని పరిశీలిస్తున్న ఎండిఎం జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు

ప్రచారం చేపడుతున్న నాయకులు

టిడిపి నేతల ప్రచారం

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలోని ఉద్దండపురం లో శుక్రవారం భవిష్యత్తు గ్యారెంటీ పేరిట టిడిపి విడుదల చేసిన మహాశక్తి మేనిఫెస్టో పై టిడిపి నేతలు ప్రచారం చేశారు. తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీకి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, ప్రజలకు అన్ని విధాల మేలు జరగాలంటే చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేయవలసిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయని, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైబోయిన రమణ, అప్పలరాజు, రమా కుమారి తదితరులు పాల్గొన్నారు.